మీరు పోటరుగా చేరారా? —3-వ పేజీ

మతవిభేదాలు డెయిలీహెరాల్డ్ వ్యాఖ్య —2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

చేనేత కార్మిక సంఘ రాయబారం —4-వ పేజీ

సంస్థానప్రజలు: పట్టాభిహితవు —2-వ పేజీ

316347

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. THURSDAY. 27th September, 1945. No. 149. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

ఇండోచైనా, సయాం, జావాల్లో స్వాతంత్ర్యజ్వాల

దూరప్రాచ్యంలో రష్యాజోక్యం

విదేశాంగమంత్రులసభలో మోలటోవ్ కొత్తఎత్తు

లండన్, సెప్టెంబరు 25: మిత్రరాజ్యాల విదేశాంగ మంత్రులసభ స్థిరమైన నిర్ణయము లేవియును చేయలేని స్థితిలోకి వచ్చింది. ఇట్టి స్థితిలో పాశ్చాత్యదేశాలు బాల్కన్ రాజ్యాల వ్యవహారాల జోలికి రాకూడదని రష్యా ఒక నైపు వాదిస్తూ దూరప్రాచ్య వ్యవహారాలలో మాత్రం మిత్రరాజ్యాలన్నీ సమష్టిగా వ్యవహరించాలని తెలియజేసింది. మోలటోవు యొక్క యీ కొత్తఎత్తు యితరులకు విస్మయం కలిగించినది. మధ్యధరా ప్రాంతమున తమకు ప్రాపకం కావాలని నిగతవారం తెలిపిన మోలటోవు ఇపుడు జపాన్‌కు మిత్రరాజ్యాల సమష్టి కంట్రోలు ఉండాలని సూచించినట్లు తెలుస్తున్నది.

విదేశాంగమంత్రుల సభకు నిర్ణయమైన అజెండాలో గాని, లేక ఆ సభలో చర్చించాలని పోట్స్‌డామ్ సమావేశంలో నిశ్చయించిన సర్దుబాటుశాంతులతో గాని దూరప్రాచ్య వ్యవహారముల ప్రస్తావనయే లేకున్నప్పటికీ రష్యా ఆ విషయమై ప్రస్తావించడం ఆశ్చర్యంగా ఉంది. జపాన్ విషయం యీ సభలో చర్చించవలెనా లేదా అనేసంగతి యింకా నిర్ధారణగా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది. కాని ఆ విషయమే చర్చకు రానున్నట్లయితే విదేశాంగమంత్రులు త్వరలో వెళ్ళిపోనున్నారనే వదంతి ఎలా వ్యాపించినదో ఊహించడం కష్టం.

సమావేశానికి సంబంధించిన పనులను తమ డిప్యూటీలకు వదిలి విదేశాంగమంత్రులు లేపులండన్ నుండి జెర్సీకోతారని ప్యారిస్‌నుండి ఒకవార్త వ్యాపించినప్పటికీ మంత్రులు వెళ్ళిపోయేదీ యింకా యిప్పటివరకు నిర్ణయంకాలేదని అధికారిత్యా తెలుస్తున్నది.

జపాన్‌ను కంట్రోలుచేసే విషయంలో యితరదేశాలు జోక్యం కలుగజేసుకోకూడదని అమెరికా యిటీవల తెలిపినందున అందుకు ప్రతీకారంగా రష్యా ఈ ఎత్తును తలపెట్టి యుండవచ్చునని ఎంచబడుచున్నది.

యూరోపుదేశాల వ్యవహారాలు మాత్రమే విదేశాంగమంత్రుల సభలో చర్చకు రాగలవనే ఉద్దేశ్యంతో తాను సభకువచ్చినట్లు అమెరికాకార్యదర్శి జేమ్స్ బిర్నెస్ చెబుతూ సోవియట్లు కొత్తసమస్యను లేవదీసినందుకు ఆక్షేపణ తెలిపాడు. అదికాక దూరప్రాచ్య వ్యవహారాల నిపుణులు తన దెంతేలేదని కూడా ఆయన అన్నాడు.

విదేశాలలోని సోవియటు ప్రజలను స్వదేశానికి పంపుటను గూర్చియు, ఆస్ట్రియా ఆహారసమస్య గూర్చియు యీ వాళ్ళ చర్చజరిగెను. ఆయా దేశాల రాయబార వర్గాల సహాయంతో సోవియటు ప్రజలను స్వదేశానికి తీసుకోపోవచ్చునని నిర్ణయింపబడెను. ఆస్ట్రియాకు ఆహారం కల్పించే విషయంలో మాత్రం రష్యాకు పశ్చిమ ప్రజాస్వామ్యులకు అభిప్రాయభేదాలు కలిగినవి. పంటలు విశేషంగా పండేబాల్కన్ రాజ్యాల ఆహారధాన్యాలతో ఆస్ట్రియాకు ఆహారం కల్పించవచ్చునని బ్రిటన్ అమెరికాల అభిప్రాయమైయున్నది. కాని రష్యా ఆపద్ధతిని ఆమోదించడం లేదు. రాయిటర్.

1940 లో బ్రిటన్‌పై దండయాత్ర ఆలోచన

22 దళాలను నాజీలు సన్నాహపరిచారట

బర్లిన్, సెప్టెంబరు 25: 1940 శరదృతువులో దక్షిణ ఆగ్నేయ ఇంగ్లండులపై దండయాత్ర ప్రారంభించడానికి జర్మనులు వేసిన ప్లానులు ఇప్పుడు బయటపడుతున్నవి. ఇందుకు జర్మనులు 22 సైనిక దళాలను ప్రత్యేకించారు. 17 దళాలను రిజర్వులో వుంచడానికి ఏర్పాటు చేసుకున్నారు. 16-వ, 9-వ దళాలు "ఎ" గ్రూపుగా నిర్మించారు. 16-వ దళం డంకర్క్, కాలే, బోలోన్, సోమ్‌వది ముఖద్వారం ప్రాంతాలనుంచి నూర్డ్‌కా, హాస్టింగ్స్‌ల మధ్యవున్న కెంటిషోస్తానపై దిగాలని నాజీలు సంకల్పించారు హాస్టింగ్స్, షోర్‌హామ్‌ల మధ్యవున్న రోమ్నీ ఆడుసుగూములవద్ద విమాన వాహకనౌకలు సాయపూట్లద్వారా దిగాలని ఏర్పాటు. ఇందుకు నాజీలు రహస్యాయుధాన్ని సైతం కనిపెట్టారు. ఇది ఆరుగుండ్ల బారుఫిరంగి.

"జపాను ఆక్రమణ 6 నెలల్లో పూర్తికాదు"

మెక్ ఆర్థర్ ప్రతినిధి ప్రకటన

టోకియో, సెప్టెంబరు 23: సాధ్యమైనంత తక్కువసేనతో జపానుపై ఆక్రమణ చాలా సంవత్సరాలపాటు జరుగుతుందని జనరల్ మెక్‌ఆర్థర్ తన కార్యాలయ ప్రతినిధిద్వారా తెలియజేస్తున్నాడు. ఆక్రమణసేనను ఆరునెలలలోనే ఉపసంహరిస్తామని జనరల్ మెక్‌ఆర్థర్ ఎన్నడూ చెప్పివుండలేదని కూడా ఇదే ప్రతినిధి అంటున్నాడు. క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా వుండకపోయినట్లయితే ఆరునెల్లలోనే ఆక్రమణ ముగించవచ్చునని మెక్‌ఆర్థర్ ఎవరితోనో చెప్పాడని వెలువడిన వార్త నిజంకాదట.

బర్మాకు ఇండియా వస్త్రం రవాణా

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 22: 35 లక్షల గజముల నుండి బర్మాకున్నూ 10 లక్షల నుండి మలాయాకున్నూ ఇండియానుంచి జరూరుగా రవాణా కావలసివున్నదని నిర్ణయించారు. సైనిక శాఖకు సప్లయిచేయబడిన వస్త్రాల చరకులోనుంచి కొంత నుండు సైనికశాఖవారు సప్లయి చేస్తారు.

భటేల హైదరీగారు లండనుకు వెళ్లి వచ్చి అక్కడజరిగిన సంప్రతింపులకు ఫలితంగా యీ రవాణా నిర్ణయము జేయబడినది.

నూన్ తివానా సంభాషణలు

లాహోరు, సెప్టెంబరు 24: లీగు యూనియనిస్టు ముస్లిముల మధ్య సభ్యత జరుపబడి గాలించుకొనుటకు ఫిరోజ్‌ఖాన్ నూన్, తివానాలాగార్లకు జరిగిన సంభాషణలు చాలావరకు భగ్నమైనట్లే ఎంచవచ్చును. పంజాబు ప్రధానిని ఒకే మారు కలుసుకొన్నమీదట ఫిరోజ్‌ఖాన్ నూన్‌గారు లాహోరునుండి క్వెట్టాకు వెళ్లారు. అక్కడ అలదు సన్నాకు సంభాషణల గూర్చి తెలుపుతారని ఊహింపబడుచున్నది. నూన్, యూనియన్‌ఖాన్ ఉభయులు యీ విషయమై ఎట్టి ప్రకటన చేయుటకు నిరాకరించిరి. యూనియనిస్టు పార్టీసభ్యులను ముస్లిములు లీగు టికెట్టుమీద ఎన్నికలందు పోటీచేస్తే యూనియనిస్టు పార్టీ మరవర్గపక్షం గా ఎన్నికలకు పోటీచేయవలసి వచ్చుటనే కారణంతో పంజాబు ప్రధాని ఆ ఏర్పాటుకు ఒప్పుకోలేదని భావింపబడుచున్నది. ఖిజార్ హయాత్‌ఖాన్‌కు హిందువుల బ్రోత్బలమును పోగొట్టుకోటానికి యిష్టంలేదట. అందుచేతనే అరకు బహిరంగంగా లీగుయుక్క పాకిస్థాన్ సిద్ధాంతాన్ని బలపరుచుటకు మనదీస్తున్నట్లు బోధించుచున్నది.

(స్వ. వి.)

సింగపూర్‌లో బోస్ ఆఖరురోజులు

సింగపూర్, సెప్టెంబరు 25: రాయిటర్సువిలేఖరి రాజామణి బ్రిగ్గా ప్రాస్తున్నాడు: సుభాష్ బోస్ స్వతంత్రహిందూ ప్రభుత్వ ప్రధానకార్యస్థానం ఆజాద్ హింద్ ఫౌజ్ చివర శిబిరం సింగపూరులో యదాచుజాతి కోటీశ్వరుడు పెయిర్ రాజభవనంలో ఆగస్టు మధ్యవరకూ ఉంటూ ఉండెను. ఈ రోజులలో జపానుసైనికుల ఆఫీసర్లను, బోసుకు తరచు ఘన్నాలు జరుగుతూఉండేవి. జపానుపతనం ఆసన్నమైందని బోసుకు తెలుసు. జపాను శరణ్యదన్నవార్త రేడియోద్వారా వచ్చినా సింగపూరుసేనాని జనరల్ ఇటగాకి ఇంకా బింకంగానే ఉన్నాడు. 15-వ తేదీరాత్రి బోస్ 'ఆజాద్ హింద్' రేడియో స్టేషను ఉన్నకడే భవనానికి వెళ్లాడు. అక్కడనుంచి మలే, సయాం, ఇండోచైనా, జావా, సుమాత్ర, బర్మాయోలలోని భారతీయులకు జపానువారి రితిని చేత ఒక బ్రాడ్‌కాస్టు చేయించారు. ముందు వ్రాతప్రతి తమకు చూపించాలని రేడియో అధికారులు అన్నారు గాని బోస్ ఆగ్రహంతో ఎదురుకెళ్ళి స్టేషనులోకి తిన్నగా వెళ్లిపోయాడు. అదే అతని సంకేతంతోఉన్న ఆఖరు బ్రాడ్‌కాస్టు.

ఆ బ్రాడ్‌కాస్టులో ఆగ్నేయ ఆసియాలోని భారతీయులు త్యాగాలను బోస్ ఉద్గరించాడు. "ముఖ్యమైన సంప్రదింపుల కోసం" టోక్యో వెళుతున్నానని అతను చెప్పటమే తప్ప ఏమి అగత్యం వచ్చిందో అతని సన్నిహిత అనుచరులకుగూడా శరణ్యమన్నాడే ఈ ప్రయాణం అవసరమైన అవసరాన్నిగూర్చి చెప్పలేదట. బోస్ విమానం క్షేమంగా బాంకాక్ చేరింది. కాని తర్వాత ఏమి జరిగిందీ తెలియదు. కొన్నాళ్లు పోయాక బోస్ విమానప్రమాదంలో మరణించినట్లు డోమై ఏజెన్సీ వార్తగాటోక్యోరేడియోప్రకటనవచ్చింది.

అజాద్‌హింద్‌ఫౌజ్, అజాద్‌హింద్ ప్రభుత్వాలకు సింగపూరు తర్వాత శిబిరమైంది. ప్రభుత్వం రంగూన్‌నుంచి సింగపూరు మారింది. భారతీయసేనాని కియానీని ముత్యాలకొండ ఖయిదులో ఉంచారు. మిగతా 2,000 భారతీయుల వేర్వేరు చోట్లకు చేర్చి నిర్బంధించారు.

ఇండోచైనా సయాంలో స్వాతంత్ర్యజ్వాల

వీటి పునరాక్రమణ సమస్య క్లిష్టంగా పరిణమించింది

"ఆయుధాలతో ఇండోచైనావారు సైగాన్ దిశగా తరలిపోతున్నారు"

బాంకాక్ రైలుస్టేషన్‌వద్ద చేబాంబుప్రేలుడు

లండన్, సెప్టెంబరు 25: దూరప్రాచ్యంలో జావా, ఇండోచైనా, సయాందేశాల పునరాక్రమణ మిత్రరాజ్యాలకు జటిలసమస్యగా పరిణమించిందని రాయిటర్‌వార్తలు తెలుపుతున్నవి. ఈ రాజ్యాలు ఇప్పటివరకు జపానువారి ఆక్రమణక్రింద వున్నవి. వీటిని పునరాక్రమించడానికి మిత్రసేనలు తొందరబడుచున్నవి.

మెల్బోర్న్ రేడియో 24 వ తేదీ రాత్రి జావాలో ఇండోనీషియులు తిరుగుబాటు ప్రారంభమైందనీ, జాతీయ ఉద్యమం తల ఎత్తిందనీ దాన్ని ఆస్ట్రేలియాలో ప్రస్తుతం నమ్మి సాగిస్తున్న 30,000 మంది డచ్ వర్కర్లు బలపరుస్తున్నారనీ ప్రథమపర్యాయం ప్రకటించింది. ఈ విషమ పరిస్థితిని ఎదుర్కొనడానికి, అక్కడ నావికులను దింపడానికి మిత్రరాజ్య నౌకాసముదాయంలో నుంచి డచ్చినౌకలను కొన్నిటిని ఇవ్వవలసిందని డచ్చి ప్రభుత్వం కోరినట్లు కూడా మెల్బోర్న్ రేడియో ప్రకటించింది.

సింగపూర్‌నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి అలాన్ హంఫ్రీస్ ఇలా వ్రాస్తున్నాడు: "గావాలో వున్న జపాన్ సేనలకు అడ్మిరల్ మౌంట్ బాటెన్, అధికారాన్ని ఎవరికీ అప్పగించవద్దని ఉత్తర్వులు అందజేశాడు.

ఇండోచైనా స్థితి

ఇండోచైనాలో "స్వాతంత్ర్యసమరం" చాలా రోజులనుంచీ సాగుతున్నట్లు సైగాన్‌కు ఆవలగావున్న ఒక అమెరికన్ యుద్ధనౌకనుంచి ఒక అమెరికా విలేఖరి బ్రాడ్‌కాస్టు చేశాడు.

ఇతను తెలిపిన విషయం ఇది: "అన్నామ్ వాసులు విప్లవాన్ని లేవదీస్తున్నారు. ఫ్రెంచి అధికారం కిందికి తమ దేశాన్ని యథాస్థితికి మార్చడానికి వీరు ఒప్పుకోవడం లేదు. ఆయుధపాణులై వేలకువేలమంది ఇండోచైనా దేశీయులు రాజధాని సైగాన్‌కు తరలిపోతున్నారు. వీరి ఆయుధాలు కర్రలు, గదలు చెరుకు గడలు. కర్రల చివరన కత్తులు నాటారు. కొంతమందివద్ద జపానువారి కత్తులు సైతం వున్నవి. జపానువారు ఇండోచైనా ప్రజలకు "నామమాత్రమైన స్వాతంత్ర్యం" ఇచ్చారు. బ్రిటిషువారు సెప్టెంబరు 12-వ తేదీన ఇండోచైనాకు వెళ్లారు. దీన్ని తిరిగి ప్రాంచివారికి కట్టబెట్టాలనే బ్రిటిషువారి ఉద్దేశం. ధర్మయుక్తమైన స్వాతంత్ర్య సమరాన్ని తాము సాగిస్తున్నట్లు ఇండోచైనా దేశీయ ప్రజలు విశ్వసిస్తున్నారు.

దేశంలో శాంతిభద్రతలను కాపాడడానికి తమకు రగినంత సిబ్బందిలేదని బ్రిటిషువారు అంటున్నారు. అందువల్ల ఖైదునుంచి విడుదలైన 2000 మంది ఫ్రెంచి సైనికులను, 5000 మంది జపాన్ సైనికులను (సైగాన్ ప్రాంతంలో వున్నవారు) తాము (బ్రిటిషువారు) వుపయోగిస్తున్నారట.

సయాం పరిస్థితి

సయాంలో తిరుగుబాటు గత శుక్రవారంనాడు ప్రారంభమైందని కొలంబోనుంచి లండన్‌కు కేబుల్‌వార్త వెళ్లినది.

బాంకాక్‌లో జనసమ్మర్దం బాగావుండే ఒక రైలుస్టేషను ప్రాంతంలో ఒకచేబాంబు విసరబడింది. చాలామంది ప్రజలు గాయపడ్డారు. రాజధాని కీలకస్థానాలలో సాయుధ మోటార్లు బ్రెన్‌గాన్ కెరియర్లు వుంచారు. 100 కి పైగా అరెస్టులు జరిగినవి. చైనావారి ఆస్తులను లూటీచేసినట్లు తెలుస్తున్నది.

సయాంలోని బ్రిటిషు సేనలు జోక్యం కలిగించుకోవాలని చైనావ్యాపారస్థులు విజ్ఞప్తిచేశారు. ఈ తిరుగుబాటుకు, దోమ్మాకి తామే కారణం కాదని చైనావారు అంటున్నారు. తాము మెషిన్ గన్నును ప్రయోగించలేదట.

నిరాయుధులైవున్న చైనాప్రజలు సంపుపై సయాం సేనలు కాల్పులు జరిపినవట. సయాం మిలిటరీ పోలీసులతో చైనావారు సంప్రతిస్తుండగా కాల్పులు జరిగినట్లు తెలుపుచున్నారు. యుద్ధ సమయంలో చైనావారిని కలిసంగా చూసిన కారణంగా ఈ ద్వేషభావం ఏర్పడిందట. స్థానిక జపాన్ కార్యాలయం వద్ద మిత్రరాజ్య మిలిటరీ రక్షక భటుల పహారాపెట్టారు. పరిపాలనా వ్యవహారాలలో సహాయ పడడానికి వీలుగా జపాను మిలిటరీ ఆఫీసరులను మిత్రరాజ్యాధికారులు వుండమని ఉత్తర్వుచేశారు.

కేంద్ర ఎసెంబ్లీకి నిలువగోరు కాంగ్రెస్ అభ్యర్థులు

అక్టోబరు 10 లోపుగా దరఖాస్తులు పంపవలెను

బొంబాయి, సెప్టెంబరు 25: కేంద్ర లెజిస్లేటివ్ ఎసెంబ్లీకి అభ్యర్థులుగా నిలువగోరువారు అక్టోబరు 10 తేదీలోపుగా, నూరు రూపాయల డిపాజిటుతో, బెజవాడయందలి ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ కార్యదర్శికి దరఖాస్తులు పంపుకొనవలెనని ఆం. రా. కాం. కమిటీ అధ్యక్షులు శ్రీ ప్రకాశంగారు ప్రకటించుచున్నారు. డిపాజిటు తిరిగి యివ్వబడదు. వ్యవధి తక్కువగా నుండుటచేత దీనినే నోటీసుగా పరిగణింపవలెనని ప్రకాశంగారు కోరుచున్నారు.

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అక్టోబరు 12 తేదీన బెజవాడలో సమావేశమై దరఖాస్తుల నుండి అభ్యర్థులను ఎంచుకొని, తాము ఎంచుకొన్నవారి పేర్లను కేంద్ర పార్లమెంటరీ బోర్డువారికి పంపెనరు.

ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశము బెజవాడలో అక్టోబరు 13 తేదీన జరుగును. (యు. ప్రె.)



బొంబాయిలో నెహ్రూఫోటోను వేలంవేస్తున్న శ్రీమతి సరోజినీదేవి.

'స్వాతంత్ర్యసమరంలో పాల్గొనండి'

కార్మికులకు నెహ్రూ ఉద్బోధం

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

బొంబాయి, సెప్టెంబరు 25: 'భారత స్వాతంత్ర్య పోరాటములో కార్మికులు ముఖ్య పాత్రధారులుగా నుండవలెను' అని నేటి సాయంకాలము కంగర్ మైదానమందు జరిగిన బ్రహ్మాండమైన కార్మికసభయందు పన్యసించుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిరి. క్రొత్తగా నేర్పరుపబడిన హిందూస్థాన్ మజ్‌దూర్ సేవక సంఘ యాజమాన్యమున జరిగిన ఈ సభకు శ్రీ శంకరరావ్ దేవ్‌గారు అధ్యక్షత వహించిరి.

గత మూడు సంవత్సరములలో భారతదేశమునందు జరిగిన గొప్పఘటనల విషయమై నెహ్రూగారు ప్రస్తావించిరి. ప్రజలలో అపూర్వమైన ప్రబోధము కలిగెనని ఇతరదేశములందువలే ఈ దేశములోగూడ ప్రజల భావములలో గొప్ప మార్పులు కలిగెనని పండితుడనెను. ఈనాడు భారతదేశమును బంధించుచున్న దాస్యశృంఖలలు దేశాభివృద్ధికి ప్రతిబంధకముగా నున్నవనిరి. ప్రజలు దుర్భర దరిద్రులుగా నుండిరి. నిరుద్యోగ సమస్య పరిష్కారము కావలసియున్నది. దేశ సౌభాగ్య మెట్లు వృద్ధిచేయవలెను, ప్రజల జీవిత ప్రమాణ మెట్లు అభివృద్ధి చేయవలెను? అను సమస్యలు పరిష్కరింపబడవలసి యున్నవి. దేశమునకు స్వాతంత్ర్యమున్నపుడే ఈ సమస్యలను పరిష్కరింపవీలనును కనుక స్వాతంత్ర్యమును సాధించుట ప్రధాన కర్తవ్యము. ఈ కారణముచేతనే స్వాతంత్ర్యమునకై కాంగ్రెసు పోరాడుచున్నది. అని నెహ్రూగారనిరి. 'ఆగస్టు తీర్మానము ఆమోదింపబడిన తరువాత ప్రభుత్వము నిర్బంధవిధానము నారంభించెను. కాంగ్రెసును అణచివేసితిమని ప్రభుత్వమువారు తలచిరి. కాని కాంగ్రెసు

2 వ పేజీ చూడుడు

ఆంధ్రజాతీయ ముస్లిములు

ఆజాద్ సలహా

బొంబాయి, సెప్టెంబరు 25: కర్నూలు అడ్వొకేటు జనాబ్ బిరూబనీ, అబ్దుల్ రహమాన్ (విశాఖపట్నం) మహమ్మద్ గాలీబ్ (గుంటూరు) మరి ముగ్గురు ఆంధ్ర జాతీయ మహమ్మదీయులు నిన్న కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు దర్శనము గావించి ఆంధ్రదేశమునందలి జాతీయ మహమ్మదీయులకు బలీయమగు సంస్థ నేర్పరుచు విషయమై ఒక మెమొరాండము సమర్పించిరి. ఆంధ్రమహమ్మదీయ నాయకులు ప్రస్తావించిన అన్ని విషయములపైనను కాంగ్రెస్ అధ్యక్షులు సలహానొసంగిరి.

అజాద్: ఆంధ్రకేసరి

బొంబాయి, సెప్టెంబరు 25: ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ టి. ప్రకాశంగారు కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా అజాద్‌గారిని కలిసికొని ఆంధ్రదేశమునందలి రాజకీయ పరిస్థితులను, కాంగ్రెస్ కట్టుబాట్లకు సంబంధించిన యితర విషయములను చర్చించిరి. (యు. ప్రె).

ప్రకాశంగారి రాయలసీమ పర్యటనం

బొంబాయి, సెప్టెంబరు 25: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటగు టి. ప్రకాశంగారు బొంబాయినుంచి మద్రాసుకు బయలుదేరిరి. బళ్లారి జిల్లాలో 26, 27 తేదీలయందు పర్యటనం చేస్తారు. 28, 29 తేదీలలో అనంతపూరు జిల్లాయందును 30 తేదీ అక్టోబరు 1, 2 తేదీలయందు కర్నూలు జిల్లాలోను, అక్టోబరు 3, 4 తేదీలలో కడప జిల్లాలోను, 5, 6 తేదీలలో చిత్తూరు జిల్లాయందును పర్యటనంచేసి మద్రాసుకు 7 తేదీని చేరుతారు.

'అందరూతోసివేసిన క్రిప్స్ ప్రతిపాదనలనే ఎందుకు పునరుద్ఘాటించాలి?'

'భారతస్వాతంత్ర్యాన్ని స్పష్టంగా ప్రకటించాలి'

బ్రిటిష్ ప్రభుత్వానికి కోవ్ హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 25: సోషలిస్టు పార్లమెంటు సభ్యుడు కోవ్‌గారు డెయిలీ హెరాల్డు పత్రిక కొక లేఖ వ్రాయుచు భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగెదమని బ్రిటిష్ ప్రభుత్వము స్పష్టముగా నిర్ద్వంద్వముగా ప్రకటింపవలెనని బ్రిటిషు ప్రభుత్వమువారిని కోరుచున్నాడు. కాంగ్రెసు, ముస్లిమ్‌లీగు ఉభయులు బ్రిటిషు సూచనలను నిరాకరించుటను పురస్కరించుకొని ఆయన ఈ లేఖ వ్రాయుచున్నాడు: "భారత స్వాతంత్ర్య సమస్థానమునకు గోంపోవు బాట సంపూర్ణముగా కాకపోయినను, దాదాపు సంపూర్ణముగా బంధింపబడినది. రాజప్రతినిధి, ప్రధాన మంత్రి ప్రకటనల వల్ల ఈ బాటలో ప్రారంభిస్తుననే, బాటరాని ఆటంకము లేర్పడినవని చెప్పవలసి వచ్చినందుకు చింతించుచున్నాను. క్రిప్సు ప్రతిపాదనలను కాంగ్రెసువారు నిరాకరించినవని జ్ఞాపకముంచుకొనవలెను. ఇది వరకే నిరాకరింపబడిన స్కీమును పునరుద్ఘాటింపనేల? క్రిప్సు ప్రతిపాదనలు భారత స్వాతంత్ర్యమును గారంటీ చేయలేదు. అవి అనేక రక్షణలతోను, మినహాయింపులతోను కూడియున్నవి. ఈ రక్షణలు చర్చిల్ గారి ధోరణిలో వున్నవి. ఇందువల్ల సూచనలు కేవలము హాస్యాస్పదమైన వగుచున్నవి. ఐనప్పటికి యింకా రాయబారములు జరుపుటకు ఈ సూచనలు తగిన ప్రాతిపదికయని ప్రభుత్వము వారు తలచిరి. భారతి స్వాతంత్ర్యము విషయమై భారతీయు లవలంబించు వృక్షధమును మనమెన్నడు అభిమానింపకలము. మసలబడోలో లార్డు పెథిక్ లారెన్సు గావించిన ఉపన్యాసము బ్రిటిషు పాలకవర్గము వారి మెహర్బానీ మాటలవంటిదిగా భావింపబడును. భారతదేశమునుండి తరలిపోవుట తప్ప తక్కిన సంతేయు మనము చేయసిద్ధముగానున్నాము.

మరియొక విషయము. అధినివేశ ప్రతిపత్తి ప్రాతిపదికపై కాంగ్రెసు రాయబారములు జరుపవలెను? స్వాతంత్ర్యమునకును, అధినివేశ ప్రతిపత్తికిని భేదమేమియు లేనియెడల భారత దేశమునకు స్వాతంత్ర్య మొసంగెద మను ప్రకటనను నిర్ద్వంద్వముగా, ప్రారంభదశలోనే యెందుకు చేయగూడదు? నిజమేమన, స్వాతంత్ర్యమునకును, అధినివేశ ప్రతిపత్తికిని చాలా భేదముకలదు.

అదరాబాదరా ఎన్నికలు జరుపు విషయమై కాంగ్రెసువారు గావించిన విమర్శ విషయమై ఒక్క మాట చెప్పదలచెను. కాంగ్రెసు యింతవరకు నిష్ఠ సంస్థగా నుండెనని, కాంగ్రెసు నాయకులు లిస్టులనే నిడుదల చేయబడెనని జ్ఞాపకముంచుకొనవలసియున్నది. ఇంకా చాలామంది కాంగ్రెసువారులు చెరసాలలలో నున్నారు. పోటీల పట్టికలు తప్పుల తడికలని, కల్పితములుగూడనని ఆరోపింపబడుచున్నది."

అమెరికన్ అ. ప్రె.

దరఖాస్తులు పంపాలి

టి. ప్రకాశంగారి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 25: ఆంధ్ర రాష్ట్రీకాంగ్రెసు ప్రెసిడెంటుగు టి. ప్రకాశంగారు యీ క్రింది ప్రకటన చేయుచున్నారు:

ఢిల్లీ అసెంబ్లీకి కాంగ్రెసు తరఫున సభ్యులుగా ఎన్నకోబడవలెనని కోరువారు యీ క్రింది నియోజకవర్గములనుండి మన దరఖాస్తులను పంపవలెను. (1) విశాఖపట్టణం సాధారణ నియోజకవర్గం (2) కృష్ణా-గోదావరి సాధారణ నియోజకవర్గం (3) గుంటూరు-నెల్లూరు సాధారణ నియోజకవర్గం (4) పశ్చిమగోదావరిజిల్లాలు-సాధారణ నియోజకవర్గం (5) మద్రాసునగరం (6) వాణిజ్యసంఘం తరఫున (7) భూస్వాముల నియోజకవర్గము (8) మహమ్మదీయ స్థానములకు.

మద్రాసునగరమునకు కాంగ్రెసుఅభ్యర్థిగా ఉండగోరువారు తమ దరఖాస్తులను మద్రాసునగరంలోని తమిళనాడు కాంగ్రెసుకు, ఆంధ్ర కాంగ్రెసుసంఘమునకు పంపవచ్చు. వాణిజ్యసంఘమునతరఫున అభ్యర్థిగా నుండనగినవారిని ఉభయకాంగ్రెసుకమిటీలు కలిసి నిర్ణయించవచ్చును.

పైజెప్పిన నియోజకవర్గములకు అభ్యర్థులుగా నుండగోరువారు తమ దరఖాస్తులతో పాటు 100 లు డిపాజిటుగా పంపవలెను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ ప్రధాన కార్యదర్శికి, బెజవాడకు దరఖాస్తులతో పైమొత్తము పంపవలెను.

గంటల పంచాంగం

పార్థివ సం॥ భాద్రపద బ॥ షష్ఠి

1945 సం॥ సెప్టెం 27 గురువారం

సూ॥ ఉ 1-8 తో ప 2-55 వర్జ్యం ఉ 7-25 మొ 8-55 కు.

బ॥ సప్తమి సెప్టెం 28 శుక్రవారం

సూ॥ ఉ 11-5 మ్రు ప 1-37 వర్జ్యం లే 9-43 మొ 11-15 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ భాద్రపద బ॥ షష్ఠి

గురువారము

అసలు విషయము

బ్రిటిష్ ప్రతిపాదనలు అస్పష్టముగానూ, అనంగీకారముగానూ, అసంతృప్తికరముగానూ ఉన్నవని అఖిలభారత కాంగ్రెసు కమిటీ గావించిన తీర్మానము - బ్రిటిషు అధికార, అనధికార వర్గములలో కలవరపాటుకు కారణమైనది. బ్రిటిషు పత్రికలు, టోరీనర్గానికి చెందినా, కార్మిక పక్షమునకు చెందినా ఒకే ధోరణిని అనుసరించి కాంగ్రెస్ తీర్మానమును విమర్శించినవి.

ప్రతిపాదనలలో భారతస్వాతంత్ర్యప్రసక్తి లేదనడం అన్యాయం అని బ్రిటిషు కార్మిక పక్షపత్రిక వ్రాసింది. ఆ పత్రిక విమర్శకు ఆ పత్రికే ప్రచురించిన పార్లమెంటు సభ్యుడు కోప్‌గారి వ్యాసము సమాధానము ఇచ్చినది. "భారతదేశమును నడలి రావడము వినా ఇతరములు ఏవైనా చేయడానికి మనం సిద్ధంగా ఉన్నాము. నిజంగా అధినివేశ ప్రతిపత్తికీ, సంపూర్ణస్వాతంత్ర్యమునకూ తేడాలేకపోతే కాంగ్రెసు అధినివేశ ప్రతిపత్తి నాధారంగా చేసుకునేటందుకు రాయబారాలు జరపాలి? ఇప్పుడే, మొదటి దశలోనే భారతస్వాతంత్ర్యం గురించి ఎందుకు ప్రకటించరాదు?" అని కోప్‌గారు ప్రశ్నించుచున్నారు. భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తి ఇచ్చిన వెంటనే బ్రిటనుతో సంబంధమును తెగతెంపులు చేసుకుంటుంది గనుక వెంటనే భారతదేశమును సర్వస్వతంత్రదేశముగా ప్రకటించవలెనని బెర్ట్రాండ్ రస్సెల్‌గారు సూచించుచున్నారు. దేశములో గల విభేదములను, బ్రిటిషు ఆధిపత్యమును భారతదేశముపై స్థిరపరచుటకు ఉపయోగించ మని డెయిలీహెరాల్డ్ కార్మికపక్షము తరఫున హామీని ఇచ్చుచున్నది.

అమెరికా, చర్చిల్ అంటే భారతీయులకు సదభిప్రాయము లుండుట సహజమే నయటా, బ్రిటిషు సత్సంకల్పములు నెరవేరుటకు తోడ్పడవలసిన కార్మికపక్ష పత్రిక ప్రశ్నించుచున్నది. వాగ్దానాలు చేయుటలోనూ, వాటి ప్రకారము నడుచుకొనకపోవుటలోనూ అట్లీ, లాబెన్సులు చర్చిల్, అమెరికాలకు ఏ విధముగనూ తీసిపోరని బ్రిటిషులో ప్రకటనా, ఆ తరువాత ప్రవర్తన బుజువుచేయుటలేదా?

రాష్ట్రములలో ఏర్పడ్డ పరిపాలనా కాలపరిమితి పొడిగించేయుటకు అవకాశ మిచ్చిన ప్రకటనలో ఒక విధ్వంసకర సిద్ధాంతము, ఈ విధానమును దీనిని గుర్తించుచు, ఇండియా కార్యదర్శి పదవికి తగదని పెథిక్ లారెన్స్ విమర్శించియున్నారు. కాని తన్నీ ఈయన అపదవిని ఆక్రమించి అందుకు భిన్నంగా ప్రవర్తింపక ఆ అధమసూచనలలోనే నడుచుచున్నారు. ఎర్నెస్ట్‌బెవిన్ బ్లాక్ పూలు సభలో ఉపన్యసిస్తూ కార్మికపక్షం అధికారంలోకి రాగానే ఇండియా కార్యాలయమును రద్దుచేసివేస్తామని ప్రకటించిరి. ఏమైనది ఆ ప్రకటన?

ఇక ఎన్నికల ఫలితములు తేలగానే రాజ్యాంగ తయారీసంఘమును ఏర్పాటుచేయు విషయములో లార్డ్ వేవెలు ప్రసంగమునకునూ, మేజర్ అట్లీ ప్రసంగమునకునూ వ్యత్యాసమున్నది. సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రస్తావనను ఏవిధంగా వదలి వేసినారో అదేవిధముగా ప్రజాప్రతినిధి పరిషత్తు విషయంలోనూ ఖచ్చితంగా ఏమీ చెప్పలేదు. అట్లీ తనప్రసంగమున మాత్రము ప్రజాప్రతినిధి పరిషత్తు అని ప్రయోగించెనేగాని వేవెల్ ప్రసంగము నందు గాని బ్రిటిషు ప్రతిపాదనలయందు గాని ఆ మాటే లేదు. స్వపరిపాలనకు సంపూర్ణస్వాతంత్ర్యమునకూ ఎంత తేడా గలదో రాజ్యాంగతయారీ సంఘమునకూ ప్రజాపరిషత్తుకూ అంత తేడా ఉన్నది. పరాయిప్రభుత్వము పోయినప్పుడే నిజమైన ప్రజాప్రతినిధి పరిషత్తు ఏర్పడగలదు. ప్రధానమైన రెంటివిషయములోనూ బ్రిటిషుప్రభుత్వం అప్రధాన ప్రయోగములనే వాడినది.

కనుకనే కాంగ్రెస్ ఈ ప్రతిపాదనల పురస్కరించుకొనిగాక, "సత్వర అధికార బదలాయింపు" మీద ఎన్నికలలో పాల్గొని ప్రజాభిప్రాయమును వ్యక్తము చేయ సంకల్పించినది. ప్రజలు కాంగ్రెస్‌కు అఖండ విజయమును చేకూర్చి సత్వర స్వాతంత్ర్య సిద్ధికి దోహదం చేయనలసియున్నది.

ప్రజలు అసందిగ్ధంగా తమ స్వాతంత్ర్యవాంఛను ఎన్నికల ద్వారా ప్రపంచమున కెరుకపరచెదరుగాక.

ఈజిప్టులోని బ్రిటిష్ సేనలు పోవాలి

అలెగ్జాండ్రియా, సెప్టెంబరు 24: ఈజిప్టులోనున్న బ్రిటిషుసేనలు అచటినుండి తొలగిపోవలెనని యీజిప్టు ప్రధానియగు మహమ్మదు ఫాహిమ్ నొక్రాషీగారు నేడు నొక్కి వక్కాణించారు. ఈజిప్టుప్రభుత్వ నిర్ణయమునే వారు తిరిగి ప్రకటించారు. ఇంగ్లాండు - యీజిప్టులు ఒడంబడికనే ఆ రెండురాజ్యాలమధ్య నొక మైత్రి పత్రముగా మార్చవలసి యున్నది.

ఈజిప్టునుండి యితర మిత్రరాజ్యాల సేనలన్నియు తొలగిపోవుచున్నవి. కనుక బ్రిటిషుసేనలుకూడా యిచటినుండి తొలగిపోవాలి.

ఇంగ్లాండుయొక్క రక్షణ క్రిందనే, ఆశ్రయంలోను ఉన్నటువంటి రాజ్యంగా యీజిప్టు ఉండకూడదు. ఈజిప్టున్నూ ఇంగ్లాండున్నూ రెండు స్వతంత్రరాజ్యాలుగా ఉండి పరస్పరమైత్రిని వృద్ధిచేసుకోవాలి. అని నొక్రాషీపాషాగారన్నారు.

పూర్వము ఇటలీకి చెందినటువంటివన్నీ, మధ్యధరా సముద్రతీరమునందు ఉన్నటువంటివన్నీ రాజ్యాలలో మిత్రరాజ్యాల వారు ధర్మకర్తృత్వాధికారం వహించు సప్పుడు, రష్యాకూడా సదరు మిత్రరాజ్యాల పాలకకూటంలో చేరినట్లయితే, ఆనిధంగా యీజిప్టుకు చేరువలోనికి రష్యా చేరినట్లయితే, అందువల్ల యీజిప్టుకు ఏమైనానష్టమా? అంతర్జాతీయ వ్యవహార సంబంధములలో మార్పు కలుగునాయని నొక్రాషీపాషాగారిని ప్రశ్నింపగా వారు ఆవిషయమై ఏమీన్నీ జవాబు చెప్పలేదు.

విదేశాలయొక్క భవిష్యత్పరిణామత్వ విధానమును గూర్చి యీజిప్టుయొక్క అభిప్రాయములు అయిగు మిత్రరాజ్యాల విదేశాంగమంత్రులనడుగు నిదేశించవలెనదని నొక్రాషీపాషాగారు అన్నారు. ఇటలీకి సూత్రము ఆఫ్రికాకాలోనీలో స్వావరమును కల్పించరాదు. యీజిప్టుపై ఇటలీ దండెత్తుటకు అవకాశములను కలుగజేయరాదు అన్నారు.

యీజిప్టులో యుద్ధకాలపు పరిస్థితులు తొలగిపోయుటకు విదేశీయదళాలు వెళ్లిపోయినంతనే, ఆ విధముగా కాలంలో వస్తే ప్రభుత్వము తప్పక సంతోషపూర్వకంగా రానిస్తుంది అని పాషాగారు అన్నారు.



విపరీతంగా వర్షాలు కురిసినా వేలకొద్దీ వచ్చినారు ప్రేక్షకులు.

మత విభేదకక్షలు బ్రిటిష్‌వారుహర్షించరు

కొత్త బ్రిటిష్‌మంత్రివర్గధోరణి

డెయిలీ హెరాల్డుపత్రిక వ్యాఖ్య

లండను, సెప్టెంబరు 25: అట్లీ మంత్రివర్గపు పత్రికయైన డెయిలీ హెరాల్డు పత్రిక యిలా వ్రాసింది:

భారతదేశమును విభజించవలెనని ముస్లిం లీగువారు కోరుచున్నారు. అట్టిది కూడదని కాంగ్రెసువారు వాదించుచున్నారు. ఈరీతిగా ఉభయులు వివాదపడేయెడల ఉభయ రాజకీయ పక్షములవారికి సమాధాన మేర్పడుట సాధ్యముకాదు. ఆ కారణంచేత యీ క్రొత్త బ్రిటిషుకార్మిక పక్షమంత్రివర్గమునకుకూడా భారతదేశ వ్యవహారసమస్యను పరిష్కరించుట సాధ్యంకాదా? కొత్త బ్రిటిషు మంత్రివర్గము యీ సమస్య పరిష్కారం చేయుననే ఆశలు వ్యర్థమైపోవలేనా?

ఈ ఆశ లెన్నటికీ వ్యర్థంకావు. భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం కల్పించుటకు ఇండియా కార్యదర్శియగు పెథిక్ లారెన్స్‌గారు తోడ్పడదల్చుచియున్నారు. భారతదేశములో భిన్న రాజకీయపక్షముల విభేదము లున్నవనే కారణమును పురస్కరించుకొని భారతీయులను అణగద్రొక్కి ఉంచడం యీ క్రొత్త బ్రిటిష్‌మంత్రివర్గ సంకల్పంకాదు. భారతీయుల రాజకీయ పురోభివృద్ధికి యీ విభేదములను ఆటంకముగా చూపించుట వారి యుద్దేశము కాదు. బ్రిటిషువారి సూచనలను నిరాకరించినప్పటికి పురోభివృద్ధిని బ్రిటిషువారు నిరోధించుటకు పూనుకొనరు. భారతీయులు చర్చలద్వారా అయినా, అ మరీ యెడలగాని అనుమానాలతో ప్రవర్తించియుండవచ్చు. అట్టి అనుమానాలు వారి యెడల కలగడం సహజమే. బ్రిటిష్ కార్మికపక్షమువారి మాటలను భారతీయులు నమ్మవలసినదిగా కోరుచున్నాము. ఇది భారతీయులకు అసాధ్యమైన విషయంకాదు.

ఇదివరకు సూచనలకంటె అభివృద్ధి దాయకము

లండన్, సెప్టెంబరు 25: "భారతదేశమునకు గావింపబడిన క్రొత్త సూచనలు యిదివరకు వానికంటె అభివృద్ధి దాయకములు. కాని భారతదేశము స్వతంత్రమగువరకు, బ్రిటిషు - భారత సంధిషత్రము నందలి వివరములు సంపూర్ణముగా తెలియువరకు భారతదేశమునందలి బ్రిటిషు సామ్రాజ్యతత్వము నవి అంతమొందించునని చెప్పజాలము' అని భారత స్వాతంత్ర్య ప్రచారసంఘమువారు ప్రకటించుచున్నారు. ఈ సంఘమునకు ఫెన్నర్ బ్రాక్‌వే అధ్యక్షుడు. ఎన్నికల తరువాత గాక యిప్పుడే 'తాత్కాలిక భారత ప్రభుత్వ మేర్పరుపవలెనని, క్రొత్త శాసనసభలలో భారత ప్రజల నిజాభిప్రాయము ప్రకటితమగుటకు ఉత్సవసదస్సులు కనుగొనుటకు భారత రాజకీయ పక్షములవారినీ సమాలోచనలకై ఆహ్వానింపవలెనని సంఘమువారు చెప్పుచున్నారు.

లార్డు సిన్హా అభిప్రాయము

'బ్రిటిష్ సూచనలను కాంగ్రెసుపూర్తిగా నిరాకరింపలేదు. బ్రిటిషు ప్రభుత్వ రాజనీతిని వారు విమర్శించిరి. భారత స్వాతంత్ర్యమునకై పోరాడు తమ కార్యవిధానమును వారు పునరుద్ఘాటించిరి.' అని లార్డు సిన్హాగారు చెప్పిరి. కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొనుచున్నందుకు ఆయన సంతసించి లీగు మున్నగు సాంఘిక సంఘములపై కాంగ్రెసు విజయము గాంచునని ఆశించిరి. ఇండియా విమర్శనపై తనవలం దించుచున్న విధానము రాజకీయ భారతదేశములో నన్నివర్గములవారు విశ్వాసము, గౌరవాలు చూపవలెనని ఇండియామంత్రి లార్డు పెథిక్ లారెన్సు కోరెనని లార్డు సిన్హాగారు చెప్పిరి.

సంస్థాన ప్రజల భవిష్యత్తు

డా॥ పట్టాభి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 25: 'భారత జాతీయ కాంగ్రెసు, అ. భా. సంస్థాన ప్రజల మహాసభ ఒక్కటిగానే, సమష్టిగా తమ గమ్యస్థానమునే చేర నిదివరకే సన్నాహం ప్రారంభించినవి. ఒక్క అ. భా. సంస్థాన ప్రజల మహాసభ మాత్రమే సంస్థాన ప్రజలందరి పక్షమునను మాట్లాడదగియున్నది.' అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేడు ప్రకటించిరి.

సంస్థానములయందలి ప్రస్తుత ప్రభుత్వములచే ఎంచుకొనబడిన ప్రతినిధులనే ఎంచుకొనుటకు క్రిప్స్ ప్రతిపాదనలలో గల యేర్పాటును డా॥ పట్టాభిగారు నిరసించిరి. ఈ ప్రతినిధులు ప్రజల ప్రతినిధులై యుండవలెను. ఏది యెట్లున్నను, స్థానములలో నత్యధికభాగము సంస్థాన ప్రజలవిగా నుండునని ఆశించుట అతిశయోక్తి కాజాలదు. అని పట్టాభిగారనిరి. రాజ్యాంగ నిర్మాణసభకు ప్రతినిధులనెన్నుకొనదగిన సంస్థ సంస్థానప్రజల మహాసభయే అని డా॥ పట్టాభిగారనిరి.

కాంగ్రెసుకును, సంస్థాన ప్రజల సంస్థలకును గల సంబంధములను వివరించుచు 'కాంగ్రెసులో అంతర్భాగంగా స్వతంత్ర సంస్థాన కాంగ్రెస్ కమిటీలు యేర్పరుపబడుటలేదు. కాంగ్రెస్ కమిటీలకు అనుబంధములుగానున్న సంస్థాన సంఘములు అరడజను మాత్రమే యున్నవి.' అని డా॥ పట్టాభిగారనిరి.

(అమెరికన్ అ. ప్రెస్)

చైనా కమ్యూనిస్టుల పట్టుదల

చంగైషేకుతో టూంగు ఏకమవుతాడు

చుంకింగు, సెప్టెంబరు 22: చంగైషేకుతో కమ్యూనిస్టు నాయకుడగు మావోసి టూంగుగారు సమాధాన సంప్రతింపులను జరుపుచున్నారు. ఈ సమాధాన ప్రయత్న సంభాషణలు విఫలము కావు అని టూంగుగారు అన్నారు. చైనా కిప్పుడు కావలసినది ప్రశాంతమైన అభివృద్ధి పునర్నిర్మాణం. జపానువారి వశమందుండి విమోచన పొందిన చైనాలోని ప్రాంతాలలో కమ్యూనిస్టు సేనలు చాలా వరకు తగ్గించుటకు మేము ఒప్పుకోగలము. శత్రువిముక్త ప్రాంతాలలో ప్రజాప్రతినిధి ప్రభుత్వ పీఠములను ఏర్పాటు చేయవలెను. ఇందుకు చుంకింగు ప్రభుత్వం అంగీకరించాలి. ఈ విధంగా జరిగితే చుంకింగు ప్రభుత్వానికిన్ని యేనాను లోని కమ్యూనిస్టు ప్రభుత్వానికిన్నీ స్థిరమైన సమాధానం ఏర్పడగలదు. ఉభయ పార్టీలకు అంతఃకలహము ఎన్నటికీ సంభవింపజాలదు.

అన్ని పార్టీలకు సేవలను అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలి.

చంగైషేకుగారికి టూంగుగారికి కొన్ని విషయములో సమాధానంకుదిరింది. ఇంకా కొన్ని విషయములలో సమాధానం కుదరాలి.

డా॥ అలగప్పచెట్టియార్

బొంబాయి, సెప్టెంబరు 24: పూనాకు బయలుదేరి ముందు, మహాత్మాగాంధీని డా॥ అలగప్పచెట్టియారు సందర్శించారు. హరిజన నిధికి రూ 10,001 చెట్టియారు విరాళమిచ్చారు.

మైసూర్ హైకోర్టు

ఛీఫ్ జస్టిస్

బెంగుళూరు, సెప్టెంబరు 24: మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ దివాన్ బహదూర్ పి. జెంకటరమణ రావుగారి ఉద్యోగకాలం 1948 మార్చి నకు పొడిగించారు.

రాష్ట్ర కాం॥ కార్యవర్గ సమావేశం 12 వ తేదీ

13 న రాష్ట్ర సంఘ సమావేశం

శ్రీ కళా వెంకట్రావుగారి సర్వేచార కార్యక్రమము

రాష్ట్ర అసెంబ్లీ వోటర్ల లిస్టు సవరణల విషయమును గురించిన్ని కాంగ్రెసు సభ్యులను చేర్పుటను గురించిన్ని ఆయా జిల్లాల శాసనసభ్యులతో సంప్రతించుటకుగాను, యీ దిగువరీతిని శ్రీ కళా వెంకట్రావుగారు సంచారము చేస్తున్నారు.

అక్టోబరు 1 వ తేదీన నిడదవోలు, 2 న గుంటూరు, 4 న అనంతపురం, 6 న నంద్యాల, 7 న కడప, 8 న చిత్తూరు, 9 న చెన్నపట్నం, 10 న బెజవాడ.

(మరా: బొంబాయిలో మిత్రులతో చెప్పిన కార్యక్రమము రద్దయినది.)

సెంట్రలు అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమము త్వరలో వచ్చుటవలన రాష్ట్ర కాంగ్రెసు సంఘముయొక్క సాధారణ సభయు, కార్యనిర్వాహకవర్గసభయు, బెజవాడలో 12 అక్టోబరు (కాని) 13, సా. న జరుపవలసివచ్చినది. అందువలన నా సంచార కార్యక్రమము మార్పు తప్పినది కాదు. మిగిలిన జిల్లాలకు తర్వాత పస్తాను.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఓటర్ల జాబితా సవరణ

కాంగ్రెసు వాదులకు

శ్రీ కళా వెంకట్రావు హెచ్చరిక

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు కాంగ్రెసు వాదులకి క్రింది హెచ్చరిక చేస్తున్నారు:—

(1) మద్రాసు శాసనసభ ఓటర్ల పట్టికలు సవరించెదనని ప్రభుత్వ ప్రకటన వెలువడియున్నది. ఆ సందర్భంలో జిల్లా కాంగ్రెసు సంఘములు, ఇతర అధీన కాంగ్రెసు సంఘములు చేయవలసిన కర్తవ్యమును గురించి ఉ దిగువ సంగతులు గమనించగోరుచున్నాను.

(1) ప్రస్తుతము మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ పట్టికలే సవరింపబడుచున్నవికాని కౌన్సిల్ పట్టికలు సవరింపబడుటలేదు. రాబోవు కౌన్సిలు ఎలెక్షన్లు గురించి గూడా ప్రభుత్వమువారింకను ఏ నిర్ణయమునకూ రాలేదు.

(2) 30-9-45 తేదీలోగా ప్రతినియోజకవర్గము నుండియు అభ్యర్థులు ఎవరైనా, ఈ దిగువ రీతి తమతమ రెవెన్యూ డివిజన్ల ఆఫీసరుగారికి ఒక దరఖాస్తు పంపవలెను.

శ్రీ రెవెన్యూ డివిజన్ ఆఫీసరుగారికి ఈ నియోజకవర్గపు (పేరు వ్రాయండి) ఎన్నికలజాబితా సరిగాలేక అనేకమంది అర్హతగల ఓటర్లుపేర్లు అందులో చేర్చబడియుండలేదు. కావున ఈ నియోజకవర్గపు ఓటర్ల జాబితాను సవరించవలసినదిగ ఉత్తర్వు చేయవలసినదని శ్రీమద్రాసు గవర్నరుగారికి తెలుపవలెనని మిమ్మలను కోరుచున్నాను.

స్థలం. తారీఖు. సంతకం.

ఇట్టి దరఖాస్తులను ఆంధ్రరాష్ట్రములోని ప్రస్తుతం అసెంబ్లీ సభ్యులున్నూ, జిల్లా తాలూకా కాంగ్రెసుసంఘ అధ్యక్ష కార్యదర్శులునూ, అట్టి వారులేనిచో ఏ కాంగ్రెసువాది యైననూ, లక్షణము వ్రాసి 30 తేదీలోగా తమ రెవెన్యూ డివిజనలో ఆఫీసరుగారికి తప్పక అందజేయవలెను.

ఆతారీఖు దాటినచో అట్టి దరఖాస్తు అంగీకరించబడదు. అందువలన ఆనియోజకవర్గపు జాబితా ఎన్నికలలోగా సవరణకు రాదు. కావున ప్రత్యేకముగా జాగ్రత్త వహించవలెనని కోరుచున్నాను.

ప్రభుత్వ కార్యదర్శితో కళా వెంకట్రావుగారి సంభాషణ

చెన్నపురి, సెప్టెంబరు 26: మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ గారిని ఆం. రా. కాం. సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఇవాళ మధ్యాహ్నం కలుసుకొని ఓటర్ల జాబితాల సవరణను గూర్చిన్నీ ఎన్నికలను గూర్చిన్నీ మాట్లాడారు.

నాగలి యంత్రాలు అద్దెకిచ్చుట

పీలయినంత బంజరుభూమిని సాగులోనికితెచ్చి ఆహారధాన్యాల పంట పండించేయు నుద్దేశంతో వ్యవసాయ శాఖవారి నడ్డవున్న ట్రాక్టరులు (నాగలి యంత్రాలు) రయితులకు తక్కువధరలకు అద్దెకిచ్చుటకు డైరెక్టరుగారి సూచన మేరకు ప్రభుత్వం వారం గీకరించిరి. మొదటి యేడాది యీ స్కీమునకు రూ 34,596 ఖర్చగును. ఇందు సగం ఇండియాప్రభుత్వంవారు భరింతురు.

పనికారులకు పైగాగల రయితులకు ఎకరం సాగు ఉపయోగానికి ట్రాక్టరు అద్దె రూ 8, 10 ఎకరాలలోపు రయితులకు రూ 6 చొప్పున అద్దె నిర్ణయించబడెను. అవసరమని తోచిన చిన్నరయితులకు ఎకరానికి రూ 2/- చొప్పున తగ్గించి యిచ్చుటకుగూడ డైరెక్టరుకి అధికార మివ్వబడెను.

బ్రిటన్ అమెరికాలకు నూనె ఒప్పందము

లండన్, సెప్టెంబరు 25: బ్రిటను అమెరికాలకు నూనె విషయమై ఒక ఒప్పందం జరిగింది. ఆ ఒడంబడిక వివరాలు నేడు బహిరంగమైనవి. ఈ ఒప్పందంలో రెండు సూత్రాలు పొందుపరచారు.

1. పెట్రోలియం సప్లయిలు పోటీ పద్ధతిన అన్ని దేశాలకు లభ్యం కావాలి.

2. పెట్రోలియం సప్లయిలకు అంతర్జాతీయ వాణిజ్యానికి అందుబాటులో నుండే సందుకు ప్రతిఫలంగా వ్యుత్పత్తి చేసిన దేశాలయొక్క ఆర్థిక పురోగామనానికి కొన్ని వీలు కల్పించాలి.

ప్రపంచ శ్రేయోభివృద్ధికై అంతర్జాతీయ పెట్రోలియం వాణిజ్యాన్ని క్రమంగా పెంపొందింపజేయాలి అని ఉపోద్ఘాతంలో ఉల్లేఖించారు.

అమలులోఉన్న ప్రత్యేకపక్షాలను, కాంట్రాక్టులను, న్యాయశాస్త్రరీత్యా సంక్రమించిన అధికారములను ఏవిధంగానూ మార్పు చెయ్యడానికి వీలులేదు; యథాతథంగానే వీటిని పాటించవలసియుంటుంది. ఇతర దేశాలతో సంప్రతించి ఒక శాశ్వత అంతర్జాతీయ పెట్రోలియం సలహా సంఘాన్ని నియమింపవలచారు. ఇంతలో బ్రిటన్ ఎమెరికాలకు సంబంధించినంతవరకు పెట్రోలియమ్ సమస్యల విషయమై చర్చించడానికిగాను ఒక తాత్కాలిక కమిషన్‌ను త్వరలో నియమించనున్నారు.

కమిషన్లో 6 గురు బ్రిటిషువారు ముగ్గురు ఎమెరికనులు ఉంటారు. వీరు పెట్రోలియం వాణిజ్యానికి సంబంధించిన అన్ని సమస్యలు కూడా ఆలోచించి కొన్ని సిఫార్సులు చేస్తారు. అంతర్జాతీయ పెట్రోలియం సంఘంవారు ఈ సలహాలను సిఫార్సులను ఇష్టమైతే స్వీకరించవచ్చును లేదా తిరస్కరించ వచ్చును. ఎమెరికా యొక్కకాని బ్రిటిషు ప్రభుత్వంలోని ఉన్న ఏ రాజ్యము యొక్కకాని పెట్రోలియం దిగుమతికి సంబంధించిన వర్తమాన, భవిష్యత్ శాసనాలను వేటినీ ఏ విధంగానూ ఈ ఒడంబడిక బాధించదు అని కూడా ఈ ఒప్పందంలో ఉల్లేఖించబడినది.

నెహ్రూ హితవు

(1 వ పేజీ తరువాయి)

యివరకుంటె యెక్కువ బలపడినది. కాంగ్రెసు బలము జనసామాన్యమునుండి వచ్చుచున్నది. కొద్దిమంది విదేశీయులు కోటానుకోట్ల ప్రజల భవిష్యత్తును నిర్ణయించుస్థితి యేర్పడినది. కాంగ్రెసువారు రాష్ట్రములలో మంత్రివర్గము లేర్పరుతరను భయముచే ప్రభుత్వమువారు త్వరత్వరగా కొన్ని శాసనసభలను రద్దుచేసిరి. కనుక కొద్దిమంది విదేశీయుల నిరంకుశ పరిపాలన సాగుచున్నది. బెంగాలులో 20, 25 లక్షలమంది ప్రజలు క్షామమువల్ల మరణించిరి. క్షామసమయమున అసమర్థత ప్రకటించిన అధికారులే యిప్పటికున్నూ అధికారములో వున్నారు. ఈ స్థితిని సాధ్యమైన త్వరలో అంతము గావింపవలెను. ప్రజల ప్రతినిధులు కానివారు ప్రపంచసభలలో భారతదేశ పక్షమున మాట్లాడిరి. బ్రిటిషు వాణిజ్యమును అభివృద్ధిచేసికొనుటకు స్టర్లింగ్ నిల్వలను ఉపయోగించు కొనవలచుచున్నారు. బ్రిటిషువారిని పారద్రోలుట ప్రస్తుతము అత్యవసరము. బ్రిటిషువారు భారతదేశమును వదలి వెళ్లవలెననునది యింకను మన నినాదముగా వున్నది.' అని నెహ్రూగారనిరి.

భారతదేశమునకు స్వాతంత్ర్యం చేకూర్చవలసిన కర్తవ్యము భారతీయులను కార్మికులపై నున్నదని పండితుడు ఉద్బోధించెను. మీ ప్రత్యేక సంఘ శ్రేయమునకు మీరు పాటుబడ గోరవచ్చును. మీ ట్రేడ్ యూనియన్లను బలపరుచు కొనగోరవచ్చును. కాని మీ ట్రేడ్ యూనియన్లను రక్షించుటకు ఒక ప్రభుత్వము వుండవలెను. మరి భేదము. లున్నయెడల ట్రేడ్ యూనియనులు యెట్లు బలీయంగా నుండజాలవో అట్టులే మతభేదములవల్ల భారత స్వాతంత్ర్య పోరాటమునగూడ ఆటంకములు కలుగును. అని నెహ్రూగారనిరి.

కాంగ్రెసు జాతీయ సంస్థయని, కాంగ్రెసులో ప్రతి భారతీయునికి స్థానమున్నదని పండితే నెహ్రూగారు ప్రకటించిరి. తమకెంతేబలమున్నదో రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు ప్రపంచమునకు తెలియజేయవలెను. ఎన్నికల తరువాత యేమి జరుగునో యెవ్వరికిని తెలియదు. ముందు అభివృద్ధికి గల నిరోధములను, మన తోవలో గల ఆటంకములను మనము తొలగించవలెను" అని నెహ్రూ పండితుడు ఉపన్యాసము సమాప్తము చేసెను.

దేవుగారు ప్రారంభోపన్యాసము గావించుచు కార్మికుల స్వాతంత్ర్యము కొరకును, దేశస్వాతంత్ర్యము కొరకును కాంగ్రెసు పోరాడుచున్నదనిచెప్పి కార్మికులు హిందూస్థాన్ మజ్దూరు సంఘములో చేరవలెనని ఉద్బోధించిరి.

కావలెను

పదరాసు ప్రెసిడెన్సీలో నమ్మ

యేజన్సీలు యేస్టాబ్లిషుమెంటులకు మెట్రికులు నాన్‌మెట్రికులు కావలెను. వివరములకు: The Indo Finance & Transportation Corporation, Delhi.

అమ్మకము

విశాఖపట్టణము శాల్వేజి ప్రింట్స్ట్

డిపోయందు, తగరము, సీసము, ఇత్తడి, రాగి, తుక్కు, ఫెరస్ మెటల్, బ్యాటరీలు, న్యూస్ పేపరు చిన్నుకాగితాలు మొదలైనవి 29-9-45 తేది శనివారము మధ్యాహ్నము 3 గంటలకు మద్రాసులోని సివిల్ అండ్ మిలిటరీ ఆక్షనర్సు అయిన గ్యాలీ అండ్ కంపెనీవారిచే బహిరంగముగా వేలములో అమ్మబడును. సేల్ నోటీసులు పంచిపెట్ట బడియున్నవి.

టెండరు నోటీసు

ది ఏలూరు కో-ఆపరేటివు స్టోర్సు

లిమిటెడ్, ఏలూరువారికి పచారీ, కిరాణా, వస్త్రములు రామచంద్రరావు పేటలో స్టోర్సు గోడవునువద్ద సప్లయి చేయుటకు 14-10-45 తేది నాయంకాలము 3 గంటలలోగా శాంపిల్సుతో సహా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారము (ఏవస్తువులు ఎంతెంత కావలసినది వివరములతో సహా) 1-కి రు 1-0-0 వెచ్చించి స్టోర్సు ఆఫీసులో దొరుకును.

T. V. S. S. Prakasarao, B. A.
President.

ప్రకటన

పూళ్ళ గ్రామములో రివిజన్ సర్వే

నెం. 201/1, 201/8 భూములకు నాకు హక్కు లేదని కే. వెంకట్రావు 29-8-45 తేదిగల ఆంధ్రపత్రికలో ప్రకటన వేయించినారు. సదరు భూములకు నేను క్రమమైన ప్రతిఫలము యిచ్చి రిజిస్టరు క్రయ దస్తావేజు పొందియున్నాను. అప్పటినుండియు సదరు భూములు నా స్వాధీన హక్కుభుక్తములలో వున్నవి. వాటియందు నాకు హక్కు లేదని ప్రకటన వేయించినందునకుగాను కె. వెంకట్రావుపై తగు చర్య తీసుకొనబడు నని యింతమూలముగా తెలియచేయడమైనది.

పూళ్ళ, 19-9-45. } పలివెల రామచంద్రుడు వ్రాలు.

రు 500/- లు ఉచితము.

మా మందు "జౌరి-యి-హసన్" (రిజిస్టర్డు) శరీరమునందలి యేభాగపు రోమములనైనను తీసివేయును. దీన్ని వాడితే అచట యిక వెంట్రుకలు మొలవవు. చర్మము మృదువై పట్టు వాదిరి అందముగా వుంటుంది. సీసా ఖరీదు రు 2-8-0 లు. 3 సీసాలు (పూర్తి కోర్సు) రు 6-8-0 లు పోస్టేజి వుచితము, అనేకమంది వాడి నవారు యోగ్యతాపత్రములను పంపియున్నారు. ఈ యోగ్యతాపత్రములు నిజమైనవి కావని రుజువు చేయువారికి రు 500 లు బహుమతి యివ్వబడును. ఆలస్యము కాకుండ నేడే ఆర్డరు చేయండి. జాబులు ఇంగ్లీషులోనే. D (2-29)

Imperial Chamber of Science
P. A. P. B. 61, Lahore.

పరిశుద్ధత పరిపింపబడిన

ఆషా

సౌందర్యదోహదములు

యిపుడు దాగా లభించును.

ఆషా ఫేస్ పౌడర్, క్రీములు, సుగంధ ద్రవ్యములు తదితర రకములు ప్రతి స్త్రీకి అత్యావశ్యకమైనవి.

మీ దగ్గరలోని దూకాణము దగ్గరలేదా మా వద్ద నేరుగా తెప్పించుకొనుచుడు.

ఆషా టోయిలెట్స్, బొంబాయి 2.



ఎన్నికలలో కాంగ్రెసుకు హృదయపూర్వకంగా తోడ్పడుడు

బొంబాయి ప్రజలకు సర్దార్ పటేల్ విజ్ఞప్తి

కాంగ్రెస్‌బలము విశేషముగా అభివృద్ధి జెందినదని నెహ్రూ

బొంబాయి, సెప్టెంబరు 24: "బొంబాయి ఎన్నికలలో కాంగ్రెసుకు హృదయపూర్వకముగా తోడ్పడుడు. కేంద్రశాసన సభలకును, రాష్ట్రీయ శాసనసభలకును జరుగనున్న ఎన్నికలు ఈ దేశములో ప్రస్తుత అస్వతంత్రస్థితి యందుజరుగు ఆఖరు ఎన్నికలుగా నుండునట్లు చూచుటయు, అటు తరువాత జరుగు ఎన్నికలు స్వతంత్ర భారతదేశములో జరుగునట్లు చూచుటయు మీ కర్తవ్యమై యున్నది." అని నేటి సాయంకాలము బ్రహ్మాండమైన సభలో న్యాయతవహించుచు సర్దార్ వల్లభాయ్ పటేలుగారు బొంబాయి నాగరికుల నుద్బోధించిరి. 1942 సం॥ ఆగస్టులో క్విట్ ఇండియా తీర్మానము ఆమోదింపబడిన తరువాత కాంగ్రెసు కార్యవర్గము వారు బహిరంగసభ జరుపదలచియుండిన శివాజీ పార్కులో అసంఖ్యాకులను ప్రజలయెదుట హిందీలో నుపన్యసించుచు సర్దార్ పటేలు ఈ ప్రభువిజ్ఞప్తి గావించిరి. పండిత నెహ్రూ, శంకరరావు దేవుగారలు గూడ సభలో నుపన్యసించిరి.

భారతదేశము స్వతంత్ర దేశము కాగానే కాంగ్రెసు సంస్థ పనిచేయనూనునని, దేశ వ్యవహారములపై కంట్రోలు, అధికారము భారతదేశ పుత్రులకు సంక్రమించునని సర్దార్ పటేల్ గారనిరి.

1942 సం॥ ఆగస్టు 9 తేదీన నాయకుల అరెస్టు అనంతరము దేశమందేర్పడిన స్థితిగతులను వివరించుచు సర్దార్ పటేలు యిట్లు చెప్పిరి: బహిరంగసభజరిపి, స్వేచ్ఛగా మన సమస్యలను చర్చింపవీలను అవకాశం యిచ్చినట్లకు యిప్పుడు కలిగినది. ఇటీవల బందిఖానాలనుండి విడుదలయైన తరువాత నాయకు లెచ్చటికిబెట్టిన నచ్చట నూతనోత్సాహమును, నూతన ప్రబోధమును గాంచిరి. నాయకులఅరెస్టు ప్రభుత్వమువారి తీవ్రనిర్బంధ విధానము వారి దౌర్జన్యోత్సాహములను ఆణచివేయ జాలకపోయెను. ఆ కష్టకాలములో ప్రజలు అద్భుతమైన ధైర్యమును ప్రదర్శించిరి. దేశస్వాతంత్ర్యమునకై సర్వస్వము త్యాగము చేయ తాము కృతనిశ్చయులై యున్నారని ప్రజలు వెలుపలి ప్రపంచమునకు చాటిరి. ఆగస్టు తీర్మానము యిక ముందు ఆమలు పరుపబడవలసియున్నది. స్వాతంత్ర్య పోరాట మింకను ముగియలేదు. మన ఉద్యమము ధర్మమైనదనుట చేత ఓటమి యన్న మాట మనకులేదు.

బ్రిటిష్ ప్రభుత్వ నూతనసూచనలు

బ్రిటిష్ ప్రభుత్వమువారి కట్టకడపటి సూచనల విషయమై సర్దారు యిట్లుచెప్పిరి. ప్రభుత్వమువారు చెప్పుమాటలు హృదయపూర్వకమైనవా కావాయను విషయము కాలక్రమేణ తెలియగలదు. కాని, బ్రిటనులో ప్రభుత్వ స్వరూపమెట్టిదైనను భారతదేశమునకు సంబంధించినంత వరకు, బ్రిటిషుప్రజలు ఒక్కమాట మీదనే యుందురు. పూర్వ ప్రభుత్వములు భారతదేశమునకు గావించియుండిన సూచనల ముద్రలు కొత్త సూచనలలో కలవు.

ఎన్నికలలో పాల్గొను ఉద్దేశ్యము

రెండు ఉద్దేశ్యములతో మనము ఎన్నికలలో పోటీచేయ చున్నాము. కాంగ్రెసును అణచివేయ ప్రభుత్వము చాలెంజ్ ప్రయత్నించినప్పటికి దేశమంతయు ఈ జాతీయ సంస్థ పక్షమున నున్నారని, స్వాతంత్ర్యము సాధింప భారత ప్రజలు కృత నిశ్చయులై యున్నారని కాంగ్రెస్ నిరూపించును. ఈనాడు మనల నెదుర్కొనుచున్న సమస్యల నన్నిటిని మనము పరిష్కరింప వలసియున్నది. ప్రజలకు విశ్వాస పాత్రులను ప్రతినిధులు మాత్రమే ఈ సమస్యలను పరిష్కరింప గలరు. అవసరమైన యెడల మరియొక పోరాటమునకు సన్నాహములు చేయవలసియున్నది. ఇందుకుగాను దేశమునుయొక్క బలమును సాధన సంపత్తిని సకాలమున సమీకరింపవలసియున్నది.

తరువాత పండిత జవహర్లాల్ నెహ్రూగారు ఉపన్యసించిరి. ఆగస్టు తీర్మానమింకను నిలబియున్నదని పండిత నెహ్రూ ప్రకటించినప్పుడు సభికులు సంతోషపూర్వకమగు కరతాళ ధ్వనులు గావించిరి. ఆగస్టు తీర్మానము ప్రజల ఆమోదము పొందినదై యున్నది. స్వతంత్రు లగుటకు ప్రజలు కృతనిశ్చయులై యున్నారని అది స్పష్టము చేయుచున్నది. కొంతమంది కాంగ్రెసువారులు చాలా పొరబాట్లు చేసిరి. కాని కాంగ్రెసు గౌరవమునకు, దేశగౌరవమునకు కాంగ్రెసువాదులు భంగకరముగా ప్రవర్తించిన ఉదాహరణ ఒక్కటియు కానరాదు. కాంగ్రెస్ కీర్తి యెట్టి కళంకములేకుండ వారుదూచిరి. వారిఉత్సాహము దేదీప్యమానముగా వెలుగుచున్నది.

ఓటర్లుగా చేరండి

మద్రాస్ లెజిస్లేటివ్ ఎసెంబ్లీకి ఓటరువేనా? మీరు ఓటర్ల జాబితాలో ఉన్నదా? లేకపోతే వెంటనే చేర్పించుకో. అక్టోబరు 15 వరకే గడువు ఉన్నది. 21 సంవత్సరాల వయస్సు ఉండి సంతకం చేయగలిగితేచాలు. ఓటరుగా చేరవచ్చును. వెంటనే చేరండి.

పూనా వర్కింగుకమిటీ తీర్మానములను గూర్చియు, ఏ. ఐ. సి. సి. తీర్మానములను గూర్చియు నెహ్రూగారు ప్రస్తావించిరి. భవిష్యత్ భారత రాజ్యాంగము విషయమై బ్రిటిషువారు గావించియుండిన ప్రకటనపై నిర్ణయములకు వచ్చుటలో కమిటీవారు అంతర్జాతీయ పరిస్థితులను పరిగణింపవలసి వచ్చునని చెప్పిరి.

భారతదేశమునకు గావించిన సూచనను లేబర్ ప్రభుత్వము నిష్కపటభావముతో చేసినను చేయకపోయినను కాంగ్రెస్ ఆశేష భారతజాతివారి యనుమతిచేత, ప్రజలనుండి తనకు లెంతెబలము వచ్చియున్నది, కాంగ్రెస్ నాయకుల ప్రసంగములు యెంతవరకు ప్రజల మనస్సులలో నాటుకొన్నది అన్నదిప్పుడు తెలిసికొనవలసియున్నది. కాని దేశమునందలి వివిధ ప్రాంతములలో దేశ గావించియుండిన పర్యటనలవల్ల కాంగ్రెస్ బలము విపరీతముగా హెచ్చినదనుట కట్టి సందేహము లేదు. దేశమంతయు కాంగ్రెస్ పక్షమునన్నదనుటకు మీరింతమంది ఈ సభకు వచ్చుటయే నిదర్శనము అని పండితుడనెను.

పండితుడు రాబోవు ఎన్నికల విషయమై ప్రస్తావించుచు మనల నెదుర్కొనుచున్న అనేక సమస్యలు పరిష్కారము కావలసియుండుటచేత శాసనసభలలో సాధ్యమైనన్ని స్థానములను వశపరచుకొన కాంగ్రెసు నిశ్చయించెనని నెహ్రూగారనిరి. ఔషధ పరిశ్రమలు, స్టర్లింగ్ నిల్వలు మున్నగు అనేక సమస్యలను స్వతంత్ర ప్రజలుమాత్రమే సంతృప్తికరముగా పరిష్కరింపగలరని పండితుడనెను.

తరువాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ శంకరరావుదేవ్ గారు మరాఠీలో ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి: క్విట్ ఇండియా తీర్మానము గావించిన తరువాత మేము జెరసాలలకు వెళ్లినను వేజల్ ప్రతిపాదనలను నర్చింప సిమ్లా వెళ్లినను భారత స్వాతంత్ర్య సాధనముకే వెళ్లితిమి. స్వతంత్ర ప్రజలుగా జీవించెదము, లేదా భారత స్వాతంత్ర్య సాధనా ప్రయత్నమున జీవితము లర్పించెదము. ఇది మన దృఢసంకల్పము. కాంగ్రెసును అణచివేయవలెనని ప్రభుత్వమువారెంత ప్రయత్నించినను 8½ సంవత్సరము లైన తరువాత పూర్వంకంటె యెక్కువ బలముతోను, ఉత్సాహంతోను కాంగ్రెసు బైటబడినది.

(అ. ప్రె.)

ఏ. ఐ. సి. సి. సమావేశ సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

బొంబే, సెప్టెంబర్ 24: ఏ.ఐ. సి.సి. మూడేళ్లయుద్ధం తరువాత తిరిగి సమావేశమైంది. నేడు కాంగ్రెసు ఒకపథకముఒక కార్యప్రణాళిక నిర్ణయించుకొన్నది.

కాంగ్రెసునాయకులు జైలునుంచి విడుదలకాగానే సైప్రాయి విజ్ఞప్తి నాలకించి సిమ్లాకు పరుగెత్తారు. సమావేశము జయప్రదం కావించడానికి శాయశక్తులా పాటుపడ్డారు; కాని నిరాశతో తిరిగి వచ్చారు. కాంగ్రెసు ప్రథమశ్రేణి నాయకులందరును పూనాలో తిరిగి సమావేశమై దేశపరిస్థితులను సింహావలోకనం చేశారు. దీనికి ఫలితంగా, ఒకవైపున బ్రిటిషుతోనూ రెండవవైపున జీనుతోనూ యుద్ధం సలపాలని నిర్ణయించారు.

ఇంతలో వేవెలు ప్రతిపాదనలు వచ్చినై. పాతపథకాన్నే కొత్తమాటల్లో ప్రతిపాదించాడు. కార్మికప్రభుత్వమా యంతో సిమ్లా పాపాన్ని ఈ తూరి అయినా తప్పక పరిహరిస్తామని అనుకున్నారు. కాని తిరిగి తీవ్రనిరాశే.

క్రిప్సుప్రతిపాదనల ఈ కొత్తమాదిరి కూడా భారతప్రజలయొక్క అవసరములకు గాని, లక్ష్యములకుగాని నిష్ప్రయోజనమని కాంగ్రెసు నిర్ణయించింది. సంపూర్ణ స్వాతంత్ర్యానికి తక్కువదేదీ కాంగ్రెసును సంతృప్తిపరచజాలదు.

కాంగ్రెసువిధానాన్ని రెండు తీర్మానాలలో పొందుపరచారు. సాధ్యమయితే రాయబారాలు అవసరమయితే ప్రత్యక్ష పోరాటం అని తమ విధానాన్ని నిర్వచించారు. కాని ఈతీర్మానాలే కనుక వేజల్ బ్రాడ్‌కాస్టు తరువాత వ్రాయబడుండినట్లయితే రాయబారానికి ఏమాత్రం ప్రాధాన్యమూ ఇచ్చి ఉండేవారు కారని అనుకోవచ్చును. వేజల్ బ్రాడ్‌కాస్టు విన్నతోడనే అందరిలోనూ నిరాశాగోపాలు ఎగబట్టినై. సిమ్లా సమావేశ మప్పటికలా కాక ఈతూరి క్రిటిషువారి చిత్తశుద్ధిని శంకించవలసి వచ్చినది.

మార్గంలో అనేక అడ్డంకులున్నప్పటికిని కాంగ్రెసు ఎన్నికలలో పోటీచేయదలచింది. ప్రజలకు వెంటనే అధికారాన్ని సంక్రమింపజేయాలి అని కాంగ్రెసు నినాదము. కాంగ్రెసు యెన్నికలలో నిర్ధారణీయంగా పోరాడుకుందని నమ్మడానికి అనేక కారణాలున్నవి. ఎన్నికలలో జీనుకు సరూపంచలు చెయ్యాలి. ప్రతినియోజక వర్గంలోను మిత్ర సంస్థల సహకారంతో కాని స్వయంగా కాని కాంగ్రెసు జీనుతో పోటీ చేస్తుంది, నిన్నటి నుంచే సమరానికి మనుష్యులు డబ్బుకూడా పోసుచెయ్యడం ప్రారంభించింది.

మూడేళ్లు యుద్ధం జరిపినప్పటికీ కాంగ్రెసు సేనలు అప్రతిహతంగా మరో యుద్ధానికి కూడా సంసిద్ధంగా ఉన్నవి. ప్రజా ఉద్యమము యొక్క పరిమాణము తీవ్రతకూడా ఇదమదించినది. 1942 ఆగస్టు సంఘటనలగూర్చిన తీర్మానానికి సమావేశమిచ్చిన స్వాగతమే దీనికొక తార్కాణము. సుభాస్‌బోస్ సహకారి అతని ఆజాద్ సేనగాని దేనినదాంట్లో తప్పటేటనే సమావేశమైన వారిలో చాలామంది భావించారని చెప్పవచ్చును.

బ్రిటన్ భారతజాతీయ వర్గాలకు అనేక విషయాలలో ప్రాతికూల్యం వహించవచ్చుననే అనుమానం నానాటికి హెచ్చుతోంది. క్లిప్పింగు నిలువల భవిష్యత్తు, బర్మా మలయాలలో బ్రిటిష్‌వారవలంబిస్తున్న నవ్య రాజకీయ విధానము అన్యాయమని ఉగ్గడించడము, జపానుతో యుద్ధము ముగిసినందున చైనాకు ఆభినందనములు, ఇవన్నీ కాంగ్రెసు నవ్య వైతేన్యాన్ని ప్రదర్శిస్తున్నవి. భారతదేశంయొక్క ముఖ్య వాంఛ లేవీ బ్రిటను మన్నించ దనుట విశదము; అవసరమైతే అక్రమ చర్యలుకూడా అమలు జరపడానికి సంసిద్ధం కావచ్చును స్వాతంత్ర్యం సంపాదించడానికి అయిదేళ్లుసంటే అవసరంలేదని వల్లభాయ్ పటేల్ అన్న మాటలు చాలా అర్థపూరితమైనవి.

ఏ.ఐ.సి.సి. తీర్మానాలు

లండన్ అభిప్రాయాలు

లండన్, సెప్టెంబర్ 24: రాయిటర్ ప్రత్యేక విలేఖరి రోనాల్డు సి. టెచ్ఫర్డ్ ఈ కేబుల్ పంపాడు:

ఏ. ఐ. సి. సి. బ్రిటిషు ప్రతిపాదనలను తిరస్కరించడం ఇక్కడి బ్రిటిషు భారతి వర్గాలలో ఏమాత్రమూ ఆశ్చర్యం కలిగించలేదు.

రాజ్యాంగ ప్రవీణుడైన లార్డ్ హైలే ఇలా అన్నాడు: "కాంగ్రెసు రాసన్న ఎన్నికలలో పోటీచేయ నిశ్చయించుకొన్నది. ఇదే కాంగ్రెసుచేసిన తీర్మానాలలో ముఖ్యమైన విషయము. ప్రతిపాదనలు తిరస్కరించడం అంత ప్రధానమైన విషయంకాదు. ఎందుచేతనంటే ఎన్నికలలో పోటీచేస్తే మంత్రివర్గంలో పాల్గొనక తప్పదు. ఇక మంత్రివర్గాలలో చేరిన తరువాత, స్వయం పరిపాలనకై జరిగే రాయబారాలలో కాంగ్రెసు పాల్గొన నిరాకరించడము కష్టమౌతుంది.

జీనుయొక్క లండన్ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ ఆలీ ఇలా అన్నాడు: "జీనుతో ఇరుముందు రాయబారాలకు దిగమన్నముక్క తప్ప కాంగ్రెసు తీర్మానాలలో కొత్త ఏమీ కనిపించడంలేదు.

ముస్లింలకు స్వయం నిర్ణయ హక్కు ఉండవలెనని ప్రతిపాదింపబడిన సవరణను సభవారు తిరస్కరించారు. సంపూర్ణ స్వాతంత్ర్యమంటే సంపూర్ణ హిందూరాజ్యమని కాంగ్రెసు అభిప్రాయము.

పాకిస్తాన్ కంటె తక్కువదేదీ ముస్లింలను సంతృప్తి పరచజాలదు." కమిటీ ఆఫ్ ఇండియన్ కాంగ్రెస్మెన్ కార్యనిర్వాహకవర్గమువారు నిన్న ఒక అత్యావశ్యక సమావేశం జరిపారు; కార్మిక ప్రభుత్వ ప్రతిపాదనల గూర్చి కాంగ్రెసు చేసిన నిర్ణయాన్ని పునస్కరించుకొని వారు తీర్మానపు పాఠాన్ని పార్లమెంటు సభ్యులకును, ప్రాదేశిక ప్రతినిధులకును, ప్రముఖులైన ఇంగ్లీషువారికి పంపవలచారు.

ఏ. ఐ. సి. సి. అవలంబించిన వైఖరిని పూర్తిగా బలపరిచామని కార్యనిర్వాహకవర్గ చైర్మన్ అయిన పాటిస్ బి. సీలో నాకు తెలియజేశాడు.

అల్ ఇండియా రేడియో అభివృద్ధి

యుద్ధానంతరాభివృద్ధులకు రూ 50/- కోట్లు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 21: ఆల్ ఇండియా రేడియో డిపార్టుమెంటుకు బొఖారీగారు కంట్రోలరుగా ఉన్నారు. వీరి అధికార కాలపరిమితిని మరి కొంతకాలమువరకు హెచ్చించవలెనని ఆలోచన జరుగుచున్నది.

పూర్వపు కంట్రోలరు ఫీల్డెనుగారిని తిరిగి నియమించవలెనే ఆలోచనకూడా ఉన్నది. కాని ఒకసారి ఆ పనిచేసిన వారికి తిరిగి మరొకసారి ఆ పదవిని ఇవ్వరాదనే నియమమొకటి యున్నది.

ఆల్ ఇండియా రేడియోకు ఆ నిబంధనల నేర్పాటుచేసిన నాటికంటె యిప్పుడది విపరీతంగా వృద్ధిపొందినది. ఆల్ ఇండియా రేడియోశాఖకు యిటీవల ఇచ్చు నెమకటి కంటె సుమారు 90 లక్షలు పెరిగింది.

రేడియోశాఖ అధికార్గులకై యాగానంతరం స్కీములకు రూ 50 కోట్లు ఇచ్చు అంశమును వేయబడినది.

ఢిల్లీలో ఇప్పుడు 9 ట్రాన్సు మిట్టర్లు ఉన్నాయి. వీనిలో కొన్నింటిని యితర రాష్ట్రాలకు యివ్వవలసి యున్నది.

35 చోట్ల నుంచి ప్రోగ్రాములను ప్రాడ్‌కాస్టు చేయుటకు ఏర్పాట్లు చేయబడును. నగరప్రాంతములకు 100 సెంటర్లు ఏర్పాటు చేయవలసిరి.

కాంగ్రెసు ఎన్నికల ఉపసంఘము

బొంబే, సెప్టెంబర్ 22: కాంగ్రెసు ఎన్నికల ఉపసంఘమువారు ఇవ్వాళ వ్యాఖ్యాన్నము సమావేశమై ఎన్నికలకు సంబంధించిన అనేక విషయాలగూర్చి ఒక గంటసేపు చర్చించారు.

స్వతంత్ర ఆసియా రాజ్యాలసమాఖ్య

శరత్‌బాబు సుభాషితం

బొంబే, సెప్టెంబర్ 24: కుమార్ దేవేంద్రలాల్ ఖాన్, శరత్‌చంద్రబోసు గౌరవార్థమై నేటిరాత్రి తాజ్‌మహల్ హోటలులో విందుచేశారు; ఈ సందర్భములో ఉపన్యసిస్తూ, శరచ్చంద్రబోసు ఇలా అన్నాడు. "నుండు స్వతంత్ర ఏషియా జాతుల సమష్టిని (ఫెడరేషన్) స్థాపించనిదే, ప్రపంచజాతుల సమష్టిని స్థాపించడం అసాధ్యము. ఆగ్నేయ ఏషియా జాతుల సమష్టి స్థాపించినటంమీద నాకేమీ మోజులేదు. ఎందుచేతనంటే ఏషియాగూ దేశాలన్నీ కూడా సమష్టిగా ఏర్పడితేనే తప్ప ప్రాచ్యదేశాల హక్కులను కాపాడటం కాని పాలితప్రజలను ఉద్ధరించడం కాని సాధ్యపడదు.

'ఏషియా రాజ్యాలసమష్టి' అనే సందేశాన్ని దేశానికి మొట్టమొదట అందజేసినది నా రాజకీయ గురువైన సి. ఆర్. దాసు. 1922 లోనే మనము ఆతని ఈసందేశాన్ని స్వీకరించి యుండినట్లయితే, ద్వితీయప్రపంచ సంగ్రామము జరిగియుండేదికాదు, అదికాకుండగా మనమందరమూ ఈపాటికి స్వతంత్రులమై యుండేవాళ్ళము. 1926 లో ఎస్. శ్రీనివాస అయ్యంగారు ఈ సందేశాన్ని పునరావృత్తం చేశాడు. కాని మనమప్పుడు నిద్రావస్థలో ఉంటిమి; ఆయన ఉద్బోధ మనము మేల్కొలుపలేకపోయింది. శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశంగూర్చి ప్రస్తావిస్తూ బోసు ఇలా అన్నాడు: నవయుగం ప్రారంభమౌతుందని కొందంత ఆశపెట్టుకొన్నాము; కాని మన ఆశలన్నీ అడుగంటినవి. ఏంచేసినప్పటికీ కుక్కతోక వంకరగానే ఉంటుంది. సమావేశంలో ఈతూరికూడ వెనకటి అధికారతృష్ణే బైటపడింది. బెర్నార్డుషా అన్నట్లుగా దీనికి హేతు వేమిటంటే ఈ యుద్ధము ప్రజాస్వామ్యశక్తులకును, ఫాసిజమునకు మధ్య జరగలేదు; రెండురకాల ఫాసిజమ్‌లకు యుద్ధం జరిగింది; ఒకటి ఆంగ్లో సాక్సన్ ఫాసిజమ్, రెండవది ఇటాలో జర్మన్ ఫాసిజమ్.

శాన్‌ఫ్రాన్‌సిస్కోలో చైనాఅయినా పాలితరాజ్యాలతరపున గొంతెత్తకపోవడం నాకు ఆశాభంగం కలిగించింది. ఈ విషయంలో ఒక ఫిలిప్పైనో ప్రతినిధిమట్టుకు సాహసించాడు.

సమావేశసమయాన అమెరికాలో ఉండి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కావించిన మహాకృషిని మన మెన్నడు విస్మరించరాదు. ఆమెకు మన జోహారులు. స్వాతంత్ర్యసమరం నిర్విఘ్నంగా కొనసాగాలి. ఎన్నేళ్లు కారాగారశిక్ష విధించినప్పటికీ నా స్వాతంత్ర్యకాంక్ష చల్లారదు నేను ప్రభుత్వానికి కైలునుంచి ఒకసారి వ్రాశాను."

కాంగ్రెస్‌యొక్క భవిష్యత్ కార్యప్రణాళికగూర్చి ప్రస్తావిస్తూ, బోసు ఈ కార్యప్రణాళికలో తానుకూడా యథాశక్తిగా పాల్గొంటున్నా నని తెలియజేశాడు.

"ఎన్నికలు"

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీయొక్క యెన్నికదారుల జాబితాలను తయారు చేయుట, సరిచూచుట, ప్రకటించుట సంబంధించిన నిబంధనలలో ఒక నిబంధన వున్నది. దాని ప్రకారము, ప్రస్తుతము అమలులో వున్న యే యెన్నికదారుల జాబితా అయినను సవరించుటకు యెవరైనను, రెజిస్ట్రేషన్ ఆఫీసరుగారికి దరఖాస్తు పెట్టకొనవచ్చును. అటువంటి దరఖాస్తు యేదైనా వున్నయెడల దానిని రెజిస్ట్రేషన్ ఆఫీసరుగారు, గవర్నరుగారికి పంపవలెను. దానిమీదట యెన్నికదారుల జాబితాలో సవరణ జాబితా తయారుచేయవలసిన దని రెజిస్ట్రేషను ఆఫీసరుకు గవర్నరుగారు ప్రత్యేకము చేయవచ్చును. 1945-వ సంవత్సరము సెప్టెంబరు 16-వ తేదిన గవర్నమెంటువారిచే ప్రచురింపబడిన నెం 24 రు ప్రకటనలో ప్రస్తుత మున్న యెన్నికదారుల జాబితా సవరణకు ప్రజలు అంగుకు సంబంధించిన రెజిస్ట్రేషన్ ఆఫీసరుకు దరఖాస్తు చేసికొనవలసిన దని శ్రీ గవర్నరుగారు ప్రజలను కోరియున్నారు. అట్టి దరఖాస్తులను ప్రజలు 1945-వ సంవత్సరము ॥ సెప్టెంబరు 30-వ తేదికి లోగా ఆ యా రెజిస్ట్రేషన్ ఆఫీసర్లకు పంపుకొనవలసియున్నది. జాబితా సవరణ కాబడవలెనని యెవరైనను కోరగ యెడల, ప్రస్తుత మున్న జాబితా సవరణ చేయవలెనని కోరుచు వారు సదరు రెజిస్ట్రేషన్ ఆఫీసరుకు ఉత్తరము ద్వారా అడగవచ్చును. దరఖాస్తులు వ్రాయుట చేయుటకు యింతకంటె యెక్కువ గడువు యిచ్చుటకు వీలుకాదు. అందువల్ల, ప్రజలు సాధ్యమైనంత త్వరలో తమ దరఖాస్తులను పంపి తోడ్పడగలరని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు. దరఖాస్తులు పంపవలసిన వివిధనియోజకవర్గముల రెజిస్ట్రేషన్ ఆఫీసరుల జాబితా ప్రజలకు తెలియగలందులకుగాను దిగువ ప్రకటింపబడినది.

అసెంబ్లీ

నియోజకవర్గము పేరు:	రెజిస్ట్రేషన్ ఆఫీసరు
జనరల్, మహమ్మదన్, ఇండియన్ క్రిస్టియన్, ఆంగ్లో-ఇండియన్, యూరోపియన్	సిటీకి మద్రాసు కలెక్టరు, మునిసిపాలిటీలతో సహా యితర వోట్ పతి రివిన్యూ డివిజనుకు, రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు.
యానాది	జిల్లా కలెక్టరు
యూరోపియన్ కామర్స్	మదరాసు కలెక్టరు.
మదరాసు ప్లాంటర్సు ...	మదరాసు కలెక్టరు.
	నీలగిరి కలెక్టరు.
సదరన్ యిండియా ఛేంబర్ ఆఫ్ కామర్సు	మదరాసు కలెక్టరు.
నాటుకోటై నగరత్తార్సు అసోసియేషన్	మదరాసు కలెక్టరు

కార్మికనియోజకవర్గము:

(a) నాన్-యూనియన్	తత్సంబంధమైన ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్.
(b) ట్రేడ్ యూనియన్ ...	ట్రేడ్ యూనియన్సు రిజిస్ట్రారు.
బ్యాంకర్లు యేరియాలు మరియు వైద్యులు	రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగాని, లేదా తత్సంబంధమైన అసిస్టెంటు యేజంటుగాని.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మద్రాసులో క్రొత్త పార్సెల్సు డిపో తెరచుట

దిగువ 3 వ షేరాలో తెలిపినవి తప్ప మిగతా అన్నిరకముల పార్సెల్సు మద్రాసు నుండి బెంగుళూరుకున్ను, బెంగుళూరుమీదుగానున్ను బుకింగు చేయుటకు, బెంగుళూరు నుండి, బెంగుళూరుమీదుగా మద్రాసుకు బుకింగు చేసిన పార్సెల్సు తీసికొని డెలివరీ చేయుటకును, సాల్టు కొటాస్సు గుడ్సు డిపో సమీపమున డిమెల్లాస్ రోడులో, 1945 అక్టోబరు 1 వ తేదిన ఒక క్రొత్త డిపో తెరవబడును.

2. 1945 అక్టోబరు 1 వ తేదీ లగాయతు, బెంగుళూరుకును బెంగుళూరు మీదుగా నున్ను పార్సెల్సు (దిగువ 3 వ షేరాలో తెలిపినవితప్ప) దిగువ సెంటరులవద్ద బుకింగు చేయవచ్చును.

డిమెల్లాస్ రోడులో క్రొత్త డిపో
మద్రాసు సెంట్రలు
మద్రాసు బీచి
రాయపురము
బేస్ బ్రిడ్జి
వాషర్‌మన్ పేట
తండియార్పేట
కొరుకుపేట
టౌన్ బుకింగ్ ఆఫీసు - ట్రిప్లికేన్
,, ,, ,, యెస్‌ప్లనేడ్
,, ,, ,, మౌంట్‌రోడు

3 దిగువ తెలిపిన గ్రాఫిక్కులు, మద్రాసు సెంట్రల్, మద్రాసు బీచి, రాయపురం, బేస్ బ్రిడ్జి, వాషర్‌మన్‌పేట, తండియార్పేట, కొరుకుపేట స్టేషనులవద్దను, ట్రిప్లికేన్, యెస్‌ప్లనేడ్, మౌంట్‌రోడ్ టౌన్ బుకింగు ఆఫీసులవద్దను మాత్రమే బుకింగు చేయవలెను.

1. యెస్కార్టులో అవసరమైన మిలిటరీ గ్రాఫిక్.
2. క్రేలుకు సామానులు అపాయకరమైన వస్తువులు.
3. దుర్వాసన వస్తువులు.
4. ఆయుధములు మందుగుండు సామానులు.
5. 3 మీల కంటె యెక్కువకూడు సింగిల్ ప్యాకేజీలు.
6. 6 అడుగుల పొడుగు 4 అడుగుల యెత్తు 4 అడుగుల వెడల్పు గల సింగిల్ ప్యాకేజీలు.
7. పెద్దసు సామానులు.
8. మినహాయించిన వస్తువులు.
9. అన్నిరకముల జాళీలు.
10. గడ్డి, వెత్త, ల్యూసర్న్.
11. చెడిపోవునవి, చెడిపోనివి, బారీప్రమాణములో సామానులు.
12. జంతువులు, పక్షులు.
13. మంచుగడ్డ, క్రొవ్వు, నూనె.
14. ప్రయాణీకుల సామాను.
15. అన్నిరకముల నూనెలు, నెయ్యి, కర్రలు, ఇన్న వగైరా.

4. బెంగుళూరు నుండిన్నీ, బెంగుళూరు మీదుగానున్ను మద్రాసుకు బుకింగుచేసే పార్సెల్సు డిమెల్లాస్ రోడు నందలి క్రొత్త డిపోలో తీసుకొని అందటనే డెలివరీ చేయబడును. మద్రాసులో శ్రీ రామా విలాస్ సర్వీసువారిచేత చేయబడే పార్సెల్సుయొక్క పద్ధతి డెలివరీ సాగుచునే యుండును



ఉలి

నావికానిర్మాణము! వివిధదేశముల మధ్య సన్నిహితములు లగు సంబంధము ప్రేరిచి అనూహ్యమైన వ్యాపార వాణిజ్య, సౌభాగ్యములను హస్త గతము చేయు చిత్రపరిక్రమ. భారతదేశములోని యుద్ధానంతర పరిక్రమములకై ఇప్పుడు ఆలోచనలు జరుగుచున్నవి.

నావికానిర్మాణ పరిక్రమలో సూక్ష్మ సాధనము లైన సుత్తి, ఉలి అత్యంత అవశ్యకములు. ఈ ముఖ్యమైన పని ముట్లను సరఫరాచేయుటలో ఇనుము-ఉక్కు పరిక్రమ భారతదేశాభివృద్ధికి విస్తారముగ తోడ్పడుచున్నది.

I A C TRADE MARK

మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు వి. కనకయ్యచెట్టి అండ్ కో., 105, వైనియప్పనాయక్ వీధి, మదరాసు.

AGRICO TOOLS

ఆగ్రికో పనిముట్లు

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్.

(ఆగ్రికో డిపార్టుమెంటు), గోల్‌మూరి, వారిచే ప్రచురింపబడినది.

పరిస్థితులు వృద్ధి అగువరకు

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

పన్నులకు కట్టుబాటు చేయబడినదని ప్రచురణచేయుటకు చింతిల్లుచున్నాము.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

చక్కని కేశముల కిటుకు



వెంట్రుకలు పొడుగ్గా అందంగా వుండుకొనే మార్గం చాలా సులభం. స్వస్తిక్ పరిమళ కాస్టరాయిల్ వాడే వారందరికీ తెలుసు. కిటకు సున్నితమైన పరిమళంగల ఈ తైలాన్ని రోజూ మర్దనా చేస్తే సరి.

స్వస్తిక్ పరిమళ కాస్టర్ ఆయిల్

స్వస్తిక్ కాంతి నస్యవాడి చూడండి! మీ శిరఃకాంతి తప్పక వృద్ధి చేస్తుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లి., బొంబాయి, 16.

సేల్సు డిపో: 158 బి, ఛాప్లీ, తి. టి., మదరాసు.

నూలుకొరత: చేనేతవారి ఇబ్బంది

టెక్స్‌టైల్ కమీషనర్ వద్దకు ఆంధ్రచేనేత పారిశ్రామిక సంఘ రాయబారం

మదరాసు, సెప్టెంబరు 25: ఆంధ్ర రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘం తరఫున శ్రీయుతులు ప్రగడ కోటయ్య, కొనిన బసవరాజు, డి. కే. వర్మగార్లు రాష్ట్రీయ టెక్‌స్టైయిల్ కమీషనర్ శ్రీయస్. వెంకటేశ్వరన్ గారి దగ్గిర చేనేత పరిశ్రమకు సంబంధించిన యీ దినవ విషయములనుగూర్చి విజ్ఞప్తి అందజేసిరి. రెండు గంటల కాలము అందలి విషయములగూర్చి చర్చలు సాగించిరి.

నూలుకొరతకారణముగా లక్షలాదిమంది చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులై యిబ్బంది పడుచున్న విషయములలో మదరాసు గవర్నరు సలహాదారులు సర్. యస్. వి. రామమూర్తి పంతులుగారికి నివేదించినపుడు ప్రస్తుతపు నూలుకొరతలో అఖిలభారత నూలు పంపక విధానమువలన ఏర్పడిన దనియు యీ విధానమువలన యీరాష్ట్రమునకు యితర రాష్ట్రములకంటె ఏమాత్రము నూలు రాకపోగా యిచ్చటనుండి యితర రాష్ట్రములకు చాలా హెచ్చునూలు ఎగుమతి కావలసుచున్నదనియు చెప్పిరి. యీ పరిస్థితులను తిరిగి జాగ్రత్తగా పరిశీలించి యిచ్చట నూలు కొరత నివారణకు కృషి చేయుదునని వాగ్దానమిచ్చి యుండిరి. కాని పరిస్థితులు చక్కబడలేదనియు, జిల్లానూలుకోటాలను నిర్ణయించుటలో విషయ సేకరణ సంఘమువారి తప్పు అంచనాలను ఆధారము చేసుకొనుటవల్ల అవసరాలకంటే చాలా తక్కువ కోటాలు నిర్ణయించబడెనియు ఆ మేరకైనను నూలు సరఫరా కావన్నందున పారిశ్రామికులలో నిరుద్యోగత పెరుగుచున్నదనియు నూలు రేషనింగు ప్రవేశపెట్టబడిన సమయమున పొరపాటున వదలివేయబడిన మగ్గాలకు చేనేత కుటుంబాలలో వ్యక్తిత్వము వచ్చి కొత్తమగ్గాలను స్థాపించుకొన్న వారికి నూలు రేషన్ యివ్వవలెననియు, పశ్చిమ గోదావరి జిల్లాలో తయారగుచున్న తలపాగాలపై విశాఖజిల్లాలో తయారగుచున్న సన్న ఖద్దరు బట్టపై, కడప, గుంటూరు, చిత్తూరు, నెల్లూరు, చింగల్పట్టు ఉత్తర ఆర్కాటు జిల్లాలందు తయారగుచున్న గింగాము మర్కిలులపై చీరలపై గల ఎగుమతుల నిషేధమును రద్దుపర్చాలని రాయబారవర్గం కోరెను.

కమీషనరు శ్రీ యస్. వెంకటేశ్వరన్ గారు ఇలా సమాధానము ఇచ్చినారు.

మద్రాసు రాష్ట్రములో సెలవు 50 వేల చేట్లనూలు తయారగుచున్నది. యుద్ధ అవసరములకు, 10205 చేట్లు యీ రాష్ట్రములో మిల్లు చట్టం ఉత్పత్తికి 7 వేల చేట్లు, పవరు మగ్గాలకు 1250 చేట్లు అఖిల భారత నూలు పంపక విధానమునుసరించి యితర రాష్ట్రములకు 14633 చేట్లు పోగా మిగిలినది 22912 చేట్లు చేనేత పరిశ్రమకు ప్రత్యేకింపబడినది. యితర రాష్ట్రములనుండి చేనేత పరిశ్రమ వినియోగమునకు 850 చేట్లు రానున్నవి. మిల్లు బట్టకు యితరరాష్ట్రములపై కొంతవరకు ఆధారపడియున్న యీరాష్ట్రము నూలు ఎగుమతులను చేయక తప్పదు. ఈ విషయము మదరాసునవర్నరు సలహాదారులు సర్ యస్. వి. రామమూర్తి పంతులు గారితో చర్చింపబడి నిర్ణయింపబడినది. విషయసేకరణ సంఘమువారి మగ్గాలఅంచనా తక్కువే. సరియైనమగ్గముల జాబితా సేకరించుటకు ఏర్పాట్లు చేయుచున్నాము.

ఇప్పుడు మాకుజేరిన అంకెలనుబట్టి ఐదు లక్షలమగ్గములు వున్నవని తెలుస్తున్నవి. అపేక్షయైతే యిప్పుడు వున్న నూలు చేతిమగ్గాలకు నెలలో 16 రోజులకుమాత్రమే సరిపోతుంది. అయితే యుద్ధఅవసరములకు నూలు వినియోగము తగ్గుతున్నది. కనుక అదిగూడా చేతిమగ్గములకు వినియోగింపబడుతుంది. మగ్గాల జాబితాలను తయారుచేయుటలో వదలివేయబడినమగ్గాలకు పారిశ్రామిక కుటుంబాలలో స్థాపింపబడిన కొత్తమగ్గములకు నూలురేషన్ ఇవ్వవలయునని జిల్లాఅధికారులకు ఉత్తర్వులు పంపుదుననియు నూలు, చేనేతబట్టల సమస్యలకు సంబంధించినంత వరకు టెక్‌స్టైయిలుఆఫీసర్లు మద్రాసు రాష్ట్ర చేనేతపారిశ్రామికులసంఘము (నిడుబ్రోలు) దాని అనుబంధసంస్థల సలహాలను పొందవలయునని మా టెక్‌స్టైయిలు ఆఫీసర్లకు తెలియజేయుదుననియు తలపాగాలకు, సన్నఖద్దరుకు ఎట్టినిర్బంధనములు పెట్టకుండా ఎగుమతులకు అవకాశము గలుగజేసెదననియు, కడప, బళ్లారి, వజీరా చీరలకు గింగాం పర్టింగులకు ప్రస్తుతము వున్న స్టాపులను విడుదలకుగాను ఎగుమతుల ఏర్పాటు చేయుదుననియు చెప్పుచూ సాధ్యమైనంతవరకు ఎగుమతిరకములను చేయుట తగ్గించి రాష్ట్రవినియోగమునకు వీలుఅయిన రకములను ఉత్పత్తిచేయవలసినదిగా సలహా

ఏ. ఐ. సి. సి. విశేషాలు

భారతప్రజల స్వాతంత్ర్య సంకల్పం

(స్వకీయవిలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 24: అ. భా. కాం. సంఘ మహోజ్జ్వల సమావేశం గత రాత్రితో సమాప్తమైంది. సభను చూడవచ్చిన, ప్రజల ప్రేక్షకుల, కోలాహలం, కోలాహలంమాత్రే ఏటా జరిగే కాంగ్రెసుతో ఈ సమావేశం తుల్యంగా ఉన్నదనటమే గాకుండా, కొన్నివిధాల దాన్ని మించిందనాలి. 1942-ఆగస్టు తీర్మానం నాటి ఉత్సాహోద్రేకాలు, ప్రజ్వలమై, నాటి సంకల్పం అప్రతిహతమై మరింత వజ్రసమానమైంది. అధ్యక్షులు అజాద్‌గారి మాటల్లో బంగారాన్ని పుటం వేస్తే మేలిమివచ్చినట్లే.

కుంధవృష్టిగా వానపడుతూంటే కదలకుండా, మెదలకుండా దేశనాయకుల ప్రవచనాల నాలించటానికి నిలచిన లక్షలాది జనాన్ని చూస్తే, స్వాతంత్ర్యానుకక్తి, స్వాతంత్ర్యపిపాస, కండ్లకు సాక్షాత్కరించింది. రానున్న ఎన్నికల్లో ప్రజాహృదయం ఎట్లా ప్రత్యేక్షమౌతుందో, ఇక్కడే ప్రదర్శితమైంది.

బ్రిటిషు ప్రతిపాదనలు అసంతృప్తికరంగా ఉన్నాయని ప్రకటించినా, రాజ్యాంగ నిర్మాణసభ వస్తున్నందునా, ఎన్ని ఆటంకాలువచ్చినా అధిగమిస్తానని వేవెల్ అన్నందునా, ఎన్నికలకు నిలవటానికే కాంగ్రెసు నిర్ణయించింది. ఎన్నికల్లో కాంగ్రెసునిలిచి, గెలిచి, అఖండ విజయాన్ని పొందుతుందనటానికి రాజ్యాంగ నిర్మాణసభలో బలీయమైన ప్రాతినిధ్యంతో పాల్గొంటుందనటానికి ఎంతమాత్రం సందేహంలేదు. ఉపసంహారవచనాల్లో, "ఇక ముస్లింలీగుతో బేరాలు సాగించం. ముస్లింప్రజకోసే సమాధానానికి రావలచుకున్నాం" అని సర్దార్ పటేల్ ప్రకటించాడు. ముస్లింలీగు నాయకులకు మైలుదూరంలో ఉంటాం, ముస్లిం ప్రజలతోకలసి తిరుగుతామని నెహ్రూ ఉద్ఘాటించాడు. నెహ్రూ పండితుడు మేఘగంభీర స్వరంతో అచ్చమైన దేశభక్తినీ, గతిత్వపొందర్యాన్నీ వక్షించాడు. "స్వాతంత్ర్యానలం జ్వాజ్వల్యమాన మౌతోంది. ఉరుములకు, మెరుపులకు ఝడిసేదిలేదు. వరుణదేవుడు గూడా ఈపవిత్రాగ్నిని ఆర్పలేడు. ఆ పవిత్రాగ్నిని ప్రజ్వలనం చెయ్యటమే మన కర్తవ్యం. మన స్వేచ్ఛకు తీసుకు అడ్డుపడనివ్వం." అని గర్జించాడు. ఆజాద్ స్వస్తి వచనం చెబుతూ ఆ అగ్నిలో ఆజ్యాన్ని పోశాడు.

ఆగస్టు అగ్నితేజం

ఆగస్టు తీర్మాన భావాలకు అనుగుణంగా, దానికి దోహదంచేసినవారినే రాష్ట్రీ కాంగ్రెసు సంఘాలకు చేర్చుకోవాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారు నిర్ధరించటంచేత, వారు ప్రజల మనోగతాన్ని చక్కగా అర్థంచేసుకో గలిగారనీ కాంగ్రెసులో నాటి ఆగస్టు తేజ మేభాసిల్లుతోందనీ వ్యక్తమౌతోంది. కాంగ్రెసు వంచకులు, ద్రోహులు అంత సులభంగా కాంగ్రెసులో ప్రవేశించి, పైకిరాలేరని గూడా చెప్పవచ్చు.

కమ్యునిస్టు సభ్యుడు డా॥ ఆమ్రఖ్ గారు సవరణను ప్రతిపాదించలేదే లేవడంతోనే సభ నాల్గు మూలల నుంచీ ఆయన్ను దుయ్యబట్టుకున్నారు. కమ్యునిస్టులనుగూర్చి అంత్యనిర్ణయంచేసి, నర్మ తీసుకోనేదాకా ఆయనకు వాక్ స్వాతంత్ర్యం ఉన్నదనీ, దానినెవరూ అడ్డరాదనీ అధ్యక్షులు మందలించారు. అయినా సభ్యులు "పేకకమించి దిగు, దిగు, దిగు" అని గలభాచేశారు, ఆయనమాట వినిపించకుండాచేసి, కూర్చోబెట్టేశారు.

మొత్తంమీద ఈసమావేశంలో పెద్ద శతఘ్నులే పనిచేశాయనిపించింది. కాంగ్రెసువారు అ. భా. సంఘసభ్యులు సహితం ప్రేక్షకులుగానే కూర్చుండి పోవలసి వచ్చింది. పెద్దతీర్మానాలు, 1942ఆగస్టులో మాదిరే పెద్దబాళ్లు పటేల్, నెహ్రూ ప్రతిపాదించడంబాగానే ఉంది. పత్రకారులకు గూడా వాళ్ల భావాలేమో వెల్లడించుకోవటానికి కొంచెం అవకాశం ఇవ్వాలి. ప్రధాన తీర్మానాలపై దక్షిణ భారతనాయకుణ్ణి ఒక్కణ్ణి మాట్లాడనివ్వలేదు.

ఆంధ్ర సన్మానాలు

ఆంధ్ర నాయకులకు, గౌరవప్రేక్షకులకు స్థానికాంధ్ర సంఘాలవారు సన్మానాలపై సన్మానాలిస్తున్నారు. ఇందులో తొలిగౌరవం ఆంధ్రయువజన సంఘానిది. నిన్న ఉదయం బొంబాయిలోని అఖిల ఆంధ్ర సమాజాల తరఫున మన అంధ్రనాయకులకు

బొంబాయి రత్నాలు

(ఆంధ్రపత్రికా ప్రత్యేక విలేఖరి)

అఖిలభారత కాంగ్రెసుసంఘం ఈ సమావేశంలో గాంధిగారి దిగ్విజయ మేమంటే వరుణదేవుణ్ణి జయించుకు రాకపోవటమే. 'ఇక వచ్చే సమావేశాన్ని ఏ టెల్లకాలం వరుణదేవుని అనుగ్రహానికి పాత్రమవుతూ ఉండే చిరపంజిపట్నంలో పెట్టుకోవచ్చు! హిమాలయప్రాంతం విరూపాక్షుడు మహాత్మా త్యాగిగారు ఆదివారం సభారంభంలోనే తమాషాగా ఒక ఆక్షేపణను లేవదీశారు.

అజాద్ హింద్‌ఫౌజ్ తీర్మానంపై జరిగిన చర్చ సుభాస్‌బోస్‌పై విశ్వాస తీర్మానచర్చగా పరిణమించింది. అదే కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి కొంచెం కంటకంగా కనిపించినా అనుచర బృందానికి చాలా ఆహ్లాదంగా ఉంది.

ప్రతిపక్షప్రభువులు ప్రపంచములో ఎక్కడబడితే అక్కడ విప్లవాన్ని ప్రబోధిస్తారుగాని, తమసామ్రాజ్యంలో మాటుకు ఆ ప్రశంస రావటం ఇష్టగించరు.

మాట్లాడేప్పుడు మైకులో మొఖంపెట్టి గట్టిగా అరవరాదు. కాని చాలామంది చేసినపని అదే. మహాత్మా త్యాగిగారు మైకుకు మూలకు దూరంగా మాట్లాడుతూంటే నెహ్రూరూపడికుడు ఆయనతలను 'మైకు'లోకి తోశాడు.

సర్దార్ పటేల్ ఉద్రేకంతో మాట్లాడుతూ 'ఎజెండా'ను పుంలింగంగా నూ 'మీటింగు'ను స్త్రీలింగంగాను ప్రయోగించి, ఈ లింగసమ్మేళనంతో తమ గుజరాతీ హిందీని రాణింపజేశారు.

సభ్యులు ఎంతగలభాచేసినా ఎంత చికాకుపరచినా, ధైర్యంగా నిలచి గండం గడచి బైటబడినందుకు కమ్యునిస్టు సభ్యుడైన డా॥ ఆమ్రఖ్‌గారికి మాస్కో మెడల్" రావలసిందే!

రోషావేశపరులైన వారినుండి డా॥ ఆమ్రఖ్ ప్రాణాన్ని కాపాడిన ఆజాద్‌కు బొంబాయి మానవ కారుణ్య సంఘంవారు కృతజ్ఞతాపత్రాన్ని సమర్పించాలి.

చేతత్రిశూలము దాల్చి, గిరజాలు దాల్చిన ఆమ్రఖ్‌పైకి ఆడుగడుగునకు వాగ్బాణముల పుంఖాను పుంఖములుగా బయిలుదేరుకు, కేదారీనాథ్ గారిని ఈ దఫా శంకరాచార్య పీఠాన్ని ఎక్కించవలసిందే. అప్పుడు అఖండ హిందూస్థానానికి భంగం రాదు.

ఇన్కిలాబ్‌జిందాబాద్ ఇంకా వింటు నుచిచి, అతని క్లయింట్లయిన ముస్లింలీగువారితో ముష్టాముష్టి యుద్ధంచేస్తానని నెహ్రూ బెదరించాడు.

అవేవరకు గడ్డాలుంటే వాటికి ఇప్పుడు మాస్తే అవి అవశ్యకమైనవి. ప్రెస్ గ్యాలరీలో కొత్తకొత్తి మీసాలవారు చాలమంది బయలుదేరారు.

ఎన్నికల్లో కాంగ్రెసు గెలుపు విషయమై బొంబాయిపై పందెగాళ్లు పందెములు కాయటంలేదు. అల్లా పందెములు కాయటం వల్ల ధనరాసులు వచ్చేమాట అబద్ధమనీ, కాంగ్రెసుకు అఖండ విజయం తథ్యమనీ వారికి తెలుసు.

మదరాసు రేడియో

సెప్టెంబరు 28 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 ఏ. దేవరాజులునాయుడు (వీణెలు) మ॥ 1-0 రేడియో మహిళామండలి. మ॥2-10 సా॥ 7-15 శారదా రాజభూషణం, సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 10-0 సక్కుబాయి స్వామినాథన్ (వీణ) రా॥ 8-0 ప్రజాసాహిత్యము పదుగులు-వినోద వికాసాలు - తెలుగులో ఏ. వి. సుబ్బారావు ప్రసంగం. రా॥ 8-15 లయచిత్రం. రా॥ 8-30 రామచంద్రాపురం అగ్రహారం (తెలుగునాటిక)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 నవదర్శిత తెలుగులో కే. రామమూర్తి భాగవతరుచే హరికథ.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-45 వి. యస్. రాజాయి. సా॥ 6-0; రా॥ 8-0 కంజీవరం వి. గంగాధరంపిళ్లై (నాగస్వరం) రా॥ 10-0 వీణెలు త్రయం.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 26:

పేరుపెనగ; (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగుది) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలా ఆసీమపెం 76-0-0 76-8-0 పేరుపెనగనూనె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో వహా) రు. 168-0-0 కొబ్బరినూనె 38 పౌనుగం రత్నా 1-కి 20-10-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0. కొండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0 : ఆముదము (బిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనులగంది 190-0-0 చక్కెర: కామ్సు రు 51-0-1. 51-10-4.

బంగారు: పెంది: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (ఎల్లరదర) 52-0-0 పెట్టా బంగారు ఔంస 77 8-0. నీమపెంది ఔంస

విశాఖపట్నం

ఇక్కడి సీనియర్స్ యూనియన్ ప్రథమ వార్షికసమావేశం 19న యం. పట్టాభి రామరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. లంక సుందరంగారు ఉపన్యసించారు.

ఈశ్వర్సు "గనాక్వెల్"

అనిసైగలనుఅద్భుతముగతగ్గించును

(అన్నిమందులషాపులలో)

ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

KALAPI INDUSTRIES, BOMBAY 2

రిథిం సిగరెట్లు

మందగమనమున ఫాక్సు ట్రాట్ నృత్యసమయములో బయలెల్లెడి మనోహర గానమాధుర్యము కంటె రిథిం సిగరెట్లు యెక్కువ పవళమనముగాను తృప్తిగాను వుండును. అరుదైన పొగాకులను నేర్పుతో మిశ్రమము చేసిన ఫలితము రిథిం సిగరెట్లు వలె నిగరెట్లు నాలుగు అణాలు.

GRIMS' ADVTG. SER. (GT 250). GOLDEN TOBACCO CO., BOMBAY 24.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు

జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి (రిజిస్టర్డ్)

ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి

అంటువ్యాధులను రాసియవు

D DMM M M. MUDDANNA & SONS B. CITY

ట్రేడ్ మార్కు

దేవాలయములు, మఠములు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పశకగులలోను, వింతులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.

ఎం. ముద్దన్న అండ్ సన్సు,

పక్ ప్యూ మర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

W. P. S. M. M. 1

THE UNITED COMMERCIAL BANK LTD. AT YOUR SERVICE

నమ్మకము పుట్టించు అంకెలు

చందావేసిన మూలధనము..	రు 4 కోట్లు
చెల్లించిన మూలధనము ...	రు 2 కోట్లు
రిజర్వు ఫండు	రు 7½ లక్షలు

చేర్మన్

జి. డి. బిర్లా

ఇండియా, విదేశములందంతటనూ బ్రాంచీలు, యేజన్సీలు కలవు.

జనరల్ మేనేజరు,

బి. టి. తాకూర్.

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లి॥

2, రాయల్ యెక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.

310-11, లింగశెట్టివీధి, మదరాసు — కె. ఆర్. కె. అయ్యంగార్, మేనేజరు.

సౌకార్‌పేట (బ్రాంచ్ ఆఫీసు) — ఆర్. కేశవోపాల్, మేనేజరు.